

కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 3, నవంబర్ 2023 16 పేజీలు



2 లో..

కాంగ్రెస్ పాలనలో ధర్మపురిలో గోదావరి ఉన్న సంగతి మర్చిపోయారు

అధికారంలోకి రాగానే దళితులందరికీ దళిత బంధు

24 గంటల కరెంటు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

ప్రజా ఆశీర్వాదసభలో ముఖ్యమంత్రి కేసిఆర్

# కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి గెలిపిస్తే ధర్మపురి మరింత అభివృద్ధి

ధర్మపురి,ప్రభాతవార్త : ప్రజలు ఓటు వేసే సమయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని, ఓటు అనేది ప్రజల వద్ద ఉన్న వజ్రాయుధమని త్వరలో జరగనున్న ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుండి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిస్తే ధర్మపురి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు.

# కల్వకుంట్ల కుటుంబానికి ఏటిఎంగా మారిన కాళేశ్వరం

ప్రాజెక్టుపేరుతో కేసిఆర్ దోచుకున్న సొమ్మును మహిళల ఖాతాల్లో జమచేస్తాం

దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్య ఎన్నికలు

కాంగ్రెస్ అధినేత రాహూల్‌గాంధీ



2 లో..



మంథని - ప్రభాతవార్త : కాళేశ్వరం ప్రాజెక్టుపేరుతో లక్షకోట్లను కేసిఆర్ కుటుంబం దోచుకుందని ప్రాజెక్టులపేరుతో దోచుకున్న సొమ్మును కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కక్కించి తెలంగాణ మహిళల ఖాతాల్లో జమ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్‌గాంధీ అన్నారు.



# కాళేశ్వరం ప్రాజెక్టుపేరుతో కేసిఆర్ దోచుకున్న సొమ్మును మహిళల ఖాతాల్లో జమచేస్తాం





**మొదటి పేజి తురువాయి..**

గురువారం మంథని నియోజకవర్గంలోని మేడిగడ్డ ప్రాజెక్టును ఆయన సందర్శించారు. అనంతరం అంబటిపల్లిలో జరిగిన మహిళాసాధికారిత సదస్సులో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా అవినీతి మయమైపోయిందన్నారు. ఈ ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కుటుంబం లక్షకోట్ల అవినీతికి పాల్పడిందని దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. తెలంగాణ సంపదను కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కెసిఆర్ కుటుంబం దోచుకున్న సోమ్మును ప్రజల ముందు ఉంచి వాటిని మహిళల ఖాతాలో జమచేస్తామని తెలిపారు. తెలంగాణలో దొరల తెలంగాణ నడుస్తుందని ప్రజల తెలంగాణ తీసుకరావటానికి కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. కెసిఆర్ కుటుంబానికి ప్రాజెక్టులు ఏటిఎంగా మారిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన వెంటనే మహిళల ఖాతాల్లో నెలకు రూ.2,500 వేస్తామని అదేవిధంగా గ్యాస్ ధరను రూ.500 ఇస్తామని అదేవిధంగా ఆర్టీసీలో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పిస్తామన్నారు. దీనిద్వార ప్రతి మహిళకు నెలకు రూ.4వేల రూపాయల వరకు ఆర్థికంగా లాభం చేకూరుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటిచిన 6గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం చేస్తున్న అవినీతిని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, ఎంఐఎం, బిజెపి కలసి పనిచేస్తున్నాయని ఎన్నికల పోటీలో మాత్రం కాంగ్రెస్ బిఆర్ఎస్ పోటీపడుతున్నాయని ఈవిషయాన్ని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకరావటానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉన్నారని ఆయన అన్నారు. కాం గ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2లక్షల రుణమాపీతో పాటు నిరంతరం విద్యుత్, విద్యార్థులకు ఆర్థిక భరోసా, భూమి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవటానికి రూ.5లక్షలు అందిస్తామన్నారు. అదేవిధంగా త్వరలో ప్రకటించే మ్యానిఫెస్టో ప్రజలకు మరింత చేరువవుతుందన్నారు. రాహూల్‌గాంధీ స్పీచ్‌ను మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తెలుగులో అనువదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకులు భట్టి విక్రమార్క, ఏఐసిసి కార్యదర్శి మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**ఉద్రిక్తంగా మారిన మేడిగడ్డ**

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించటానికి గురువారం వచ్చిన రాహూల్‌గాంధీ పర్యటన ఉద్రిక్తతంగా మారింది. భారీ పోలీసుల బలగాల మోహరింపుతో ఉన్న పోలీసులు తొలుత కేవలం రాహూల్‌గాంధీని మాత్రమే కుంగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించటానికి అధికారులు అనుమతి ఇవ్వగా కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అధికారులతో వాగ్వాదానికి దిగగా మేడిగడ్డ బ్యారేజీ సందర్శనకు రాహూల్‌గాంధీతో పాటు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నాయకుడు భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును అనుమతించారు. వేలాది మంది ప్రజలు అభిమానులు రాహూల్‌గాంధీని చూడటానికి మేడిగడ్డకు తరలిరావటంతో వారిని నిలువరించటానికి పోలీసుల తరం కాలేదు. ఒక దశలో మేడిగడ్డ ప్రాజెక్టును చూస్తామని తమను ఎందుకు అనుమతించటం లేదని పోలీసులతో తోపులాట జరుగగా బారికేడ్లను తొలగించిన కాంగ్రెస్ కార్యకర్తలు, రైతులు మేడిగడ్డ బ్యారేజీ వద్దకు చేరుకున్నారు. పోలీసులు అప్రమత్తమై వారిని బలవంతంగా అడ్డుకునానరు. ఒక దశలో పోలీసుల అదుపు తప్పి పోవటంతో అక్కడ ఏం జరుగుతుంతో తెలియని పరిస్థితి ఏర్పడింది. మేడిగడ్డ బ్యారేజీని రాహూల్‌గాంధీ సందర్శించి అక్కడి నుండి నేరుగా హెలిక్యాప్టర్లో హైదరాబాద్‌కు వెళ్లగా బ్యారేజీ వద్దకు చేరుకున్న శ్రీధర్‌బాబును చూసి కార్యకర్తలు ఒక్కసారిగా నినాదాలు చేయటంతో శ్రీధర్‌బాబు కార్యకర్తలను నివారించి అక్కడి నుండి వారిని అంబట్‌పల్లికి తీసుకవచ్చారు. మేడిగడ్డ బ్యారేజీ నుండి అంబట్‌పల్లికి కార్యకర్తలు వెళ్లిపోవటంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## కొప్పుల ఈశ్వర్‌ను మరోసారి గెలిపిస్తే

# ధర్మపురి మరింత అభివృద్ధి



**మొదటి పేజి తురువాయి..**

ధర్మపురిలో బారాస ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముందు గత పాలకులు ధర్మపురి క్షేత్రంలో గోదావరి నది ఉన్న సంగతి మర్చిపోయారని, తానే కొట్లాడడంతో పుష్కరాలు నిర్వహించేందుకు నిధులు కేటాయించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే సమయంలో రాష్ట్రమంతా చీకటిగా ఉండేదని, కరెంటు సమస్య, నీటి సమస్య, ఇతర సమస్యలు ఉండేవని రాష్ట్రం ఏర్పడ్డాక మేధావులు ఆర్థిక నిపుణుల సహాయంతో ఒక్కొక్క రంగాన్ని అభివృద్ధి చేసుకుంటూ వచ్చామని, తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు కరెంటు సరఫరా కొనసాగుతుందని, 24 గంటల కరెంటు సరఫరా దేశంలో ఏ ఇతర రాష్ట్రంలో లేదని అన్నారు. దేశ ప్రధానీమోడీకి కేవలం ప్రైవేటీకరణ మాత్రమే తెలుసని, ప్రజా సంక్షేమం గురించి పట్టించుకోరని విమర్శించారు. రైతుల మోటార్లకు మీటర్లు పెడతానని కేంద్రం ప్రయత్నించిందని, అందుకు బారాసా ప్రభుత్వం అడ్డుకుందని, గత ప్రభుత్వ పాలనలో రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలకు పాల్పడ్డారని, తెలంగాణ ఏర్పడ్డాక రైతుల జీవితాల్లో సంతోషం ఏర్పడిందని అన్నారు. కాంగ్రెస్ పాలకులు తాము అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను తొలగిస్తామని అంటున్నారని, ధరణి పోర్టల్‌ను తొలగిస్తే మళ్లీ రైతుల మధ్య గొడవలు జరుగుతాయని, రాహుల్‌గాంధీకి వ్యవసాయం గురించి ఏం తెలుసని విమర్శించారు. గత కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లు కాలిపోతే రైతులు సొంత డబ్బులు పోగుచేసుకొని డిడిలు చెల్లిస్తేనే కొత్త ట్రాన్స్పర్మర్లు ఏర్పాటు చేసేవారని, బారాస ప్రభుత్వం వచ్చాక అలాంటి సమస్య తొలిగిపోయిందని అన్నారు. మళ్లీ బారాసా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధర్మపురి నియోజకవర్గంలోని దళితులందరికీ దళిత బంధు అందిస్తామని మంత్రి కొప్పుల ఈశ్వర్ చాలా సౌమ్యుడని, ఎవరి మనసును బాధపెట్టడని అన్నారు. కాంగ్రెస్ పాలకులు గతంలో ఎన్నడు పరిపాలించినట్టుగా ఒక్క చాన్స్ ఇవ్వండి అని అడుక్కుంటున్నారని, 50 ఏళ్లు పరిపాలించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలను బట్టి చూస్తే ఈశ్వర్ గెలుపు ఖాయమని తెలుస్తుందని, వచ్చే ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను 75 వేల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రస్తుతం తలసరి ఆదాయంలో తెలంగాణ ముందుందని, దేశ తలసరి ఆదాయం కంటే రాష్ట్ర తలసరి ఆదాయం ఎక్కువగా ఉందని భవిష్యత్తులో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి వైపు తీసుకెళ్తామని అన్నారు. కాంగ్రెస్‌కు అధికారమిస్తే కైలాసం ఆటలో పాము మింగి కిందికి వచ్చినట్టుగా రాష్ట్రమంతా వెనక్కి వెళ్తుందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఏర్పడ్డాక సంపాదన పెంచడం జరిగిందని పెంచిన సంపదను ప్రజలకు పంచడం జరిగిందని అన్నారు. చాలా వరకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు అడగలేదని, ప్రజల అవసరాలను గుర్తించి తామే అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజల సమస్యల్ని తన సమస్యలుగా భావిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు వెంకటేష్‌నేతకాని, ఎమ్మెల్సీలు భాను ప్రసాద్, ఎల్.రమణ, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపిలు, జెడ్పిటిసిలు బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# సంక్షేమం కోరే బిజెపికి మద్దతు ఇవ్వండి

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగిత్యాల రూరల్ మండలం సోమనపల్లి, సంఘంపెల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎం కిసాన్ ద్వారా రాష్ట్రంలో 40 లక్షల మంది రైతులు లబ్ది పొందారని, 2014 నుంచి తెలంగాణలో వడ్ల కొనుగోలు ఆరు రేట్లు పెరిగిందని అన్నారు. దొర దురహంకారానికి రాజకీయ అండా దండాలతో భయపెట్టి, మభ్యపెట్టి లొంగ తీసుకునే ప్రయత్నం మానుకోండి అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యదర్శి బొడ్డు గంగారాం, జిల్లా కార్యదర్శి ఈట్నేని రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దెల గంగరాజం, జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, ఉపాధ్యాక్షులు అంకతి సత్యనారాయణ, బూత్ అధ్యక్షుడు కంది అంజిరెడ్డి, వంగ మధుకర్, ఆరే రాకేష్, మాదాసు శేఖర్, బొడ్డు మహేష్, కూర్మ రమేష్, గోసంగరి నాగరాజు, గుర్రల తిరుపతి, మహిళలు, యువకులు నాయకులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

## నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే

## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రతి ఇంటికి ఏదో ఒక విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలో గురువారం వార్డులలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ తెలంగాణ వచ్చినాక సన్నబియ్యంతో సర్కార్ బడుల్లో పిల్లలను భోజనం అందిస్తున్నామని ప్రైవేట్‌కు దీటుగా ఇంగ్లీష్ మీడియం చెబుతున్నారన్నారు. ఈ వార్డుల్లో 73 మందికి కళ్యాణలక్ష్మి షాదిముబారక్ ద్వారా పేదింటి కళ్యాణలక్ష్మి షాది ముబారక్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు వేలు జరిగిందన్నారు. వసతులను కల్పించామని, చింతకుంట చెరువును బాగు చేసుకున్నామని, రెండు కోట్లతో మోడరన్ దోబిగార్డు నిర్మించుకున్నామని, రానున్నది తెలంగాణ సర్కార్ మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. పేదలకు సన్న బియ్యం, రూ.400 లకే సిలిండర్, 5 లక్షల కెసిఆర్ భీమా, రైతుబంధ పథకం ద్వారా 16 వేలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, కౌన్సిలర్‌లు పద్మావతిపవన్, శివ కేసరిబాబు, వార్డు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రామగుండంలో నేనంటే నేనే అంటున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు

**- బరిలో ఉంటున్న బిజెపి అభ్యర్థి,**
**- స్వతంత్ర అభ్యర్థులు ప్రారంభించిన ప్రచారం**

గోదావరిఖని, ప్రభాతవార్త.




రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ప్రచారం ముమ్మరంగా సాగుతుంది. ఒకరిని మించి మరొకరు రోజు రోజుకు ప్రచార శైలిని మారుస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రస్తుతం ప్రచారంలో పోటా పోటీగా ప్రచారం చేస్తున్నారు. కాగా మరో జాతీయ పార్టీ బిజెపి అభ్యర్థిగా కందుల సంధ్యారాణిని ఇటీవల పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. అందుకే ఆమె ప్రచారం ఆలస్యంగా ప్రారంభం అయ్యింది. ఇక మరో అభ్యర్థి రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. దాదాపు నెల రోజుల క్రితం వరకు బిజెపి పార్టీలో ఉండి రాజీనామా చేసిన సోమారపు సత్యనారాయణ తిరిగి కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలలో చివరి ప్రయత్నంగా ప్రయత్నాలు కొనసాగించారు. అందుకోసం ఆయన కూడా ఆలస్యంగా ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే ఆయన ఇప్పటికే రెండు సార్లు వరుస విజయాలు గెలిచన సోమారపు సత్యనారాయణ తనకు ఉన్న అనుభవం వల్ల కేవలం నెల రోజుల్లో నియోజక వర్గం చుట్టూ చుట్టేస్తానన్న ధీమాతో కూడా ఆయన ఆలస్యంగా ప్రచారం ప్రారంభించారని ఆయన శిబిరంలో ఉన్న నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా నామినేషన్ల కార్యక్రమం అయిపోయాక ఉపసంహారణల కార్యక్రమం కూడా ముగిసిన తరువాత ప్రచారం జోరుగా ఉంటుందని అందరూ భావిస్తున్నారు. అయితే అధికార పార్టీ అభ్యర్థి బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన వెంటనే సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎన్నికల ప్రచారానికి శంఖారావం పలకడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆ పార్టీ అధికారికంగా ప్రకటించకపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలోకి దిగి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హాత్ జోడో హాత్‌కార్యక్రమం ద్వారా ప్రజలలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. అదేవిధంగా పార్టీ ప్రచారం కూడా అంతకు తగిన విధంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తం మీద కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీలు ఎన్నికల ప్రచారంలో అగ్ర స్థానంలో ఉన్నాయి. నామినేషన్ అనంతరం మరింత దూకుడు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించండి

**- గడప గడపకు**
**బిఆర్ఎస్ నాయకుల ప్రచారం**

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌ను గెలిపించాలని బిఆర్ఎస్ నాయకులు ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి బిఆర్ఎస్ నాయకులు తిరుగుతూ బిఆర్ఎస ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలపై ప్రజలకు తెలియజేశారు. సంక్షేమ పాలన సిఎంకెసిఆర్‌తోనే సాధ్యమని, మంథని అభివృద్ధి సాధించాలంటే పుట్ట మధూకర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తె చంద్రమౌళి, సర్పంచ్ మేడగోని సతీష్, ఎంపిటిసి ఒద్ది తిరుమల తిరుపతి, సీనియర్ నాయకులు చిలువేరి భూమయ్య, గాదె స్వామి, తాడూరి అంజయ్య, తాడూరి నారాయణ, వీరేశం, అలిశెట్టి రాం బాబు, బండారపు సాగర్, గోర్ల మధూ కర్, బోడకుంటి రాంచందర్, శీదారపు కొమురయ్య, కానిగంటి అనిల్, పుల్లురి తిరుపతి, పందిళ్ల అంజి, అలిశెట్టి సుమన్, పందిళ్ల శంకర్, పందిళ్ల బక్కయ్య, గొర్ల రాయమల్లు, చుంచు కొమురయ్య , చిలువేరి రామస్వామి, చిలువేరి తిరుపతి, కలవేని శ్రీనివాస్, జిట్టవేన దేవేందర్, బోడకుంటి శ్రీనివాస్, బోడకుంటి రవి, అలిశెట్టి శ్రీనివాస్, పోలుదాసరి శ్రీనివాస్, తోబురపు కుమార్, ఎలగందుల భూమేష్, ఇరికిల్ల లక్ష్మణ్, బూడిద రమేష్, కంచర్ల కొమురయ్య, ఇరికిల్ల స్వామి తదితరులున్నారు.



## ఆయిల్ పామ్‌తో ఆరు సంవత్సరాల ఎకరానికి తరువాత లక్ష ఆదాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ఆయ్ పామ్ పంట సాగుతో ఆరు సంవత్సరాల తరువాత ఎకరానికి లక్ష రూపాయల ఆదాయం వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి తెలిపారు. ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఇసుక మేట వేసిన పొలాల్లో ఆయిల్ పామ్ పంట వేయడం వల్ల ఇసుక మేట తీసే ఖర్చు తగ్గుతుందని అన్నారు. అలాగే ఆయిల్ పామ్ వరదలకు, వడగండ్లు తట్టుకొని నిలబడి ఉంటుందని అన్నారు.ఆయిల్‌పామ్ ఎకరానికి ఎకరానికి 57మొక్కలు నాటుకోవాలని అన్నారు. ఒక మొక్కకు 20 రూపాయల చొప్పన ఎకరానికి 57 మొక్కలు 1140 రూపాయల డిడి చెల్లించాలని అన్నారు. డ్రిప్‌పై 90శాతం సబ్సిటీ ఉంటుందని అన్నారు. సదస్సులో మండల వ్యవసాయాధికారి చిందం శ్రీకాంత్, సర్పంచ్ బక్కారావు, ఎంపిటిసి కిషన్ రెడ్డి, ఉద్యానవన అధికారి శ్రీకాంత్, ఎఇఓ శ్రీలేఖ, సాగర్, కన్వీనర్లు రాజిరెడ్డి, పాపారావు, రైతులున్నారు.



## ఓసిపి 3 కృషి భవన్ కార్మికులను కలిసిన టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 పరిధిలోని ఓసిపి 3 కృషి భవన్ కార్మికులను టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా కార్మికులు వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఓసిపి 3కి వెళ్లే రహదారిపై ప్రమాదభరితంగా స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం వల్ల ఇప్పటికే ముగ్గురు కార్మికులు కింద పడిపోయి దెబ్బలు తాకాయని, ఆ స్పీడ్ బ్రేకర్ల వల్ల నడుము నొప్పులు, మెడ నొప్పులు వస్తున్నాయని, వెంటనే వాటిని తొలగించాలని కోరారు. 100 డంపర్ పార్కింగ్ యార్డులో నీటి సదుపాయం కల్పించాలని, గ్లాస్ క్లీనింగ్ కోసం సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని, టెంపర్ క్యాబిన్లు క్లీనింగ్ కోసం వ్యాక్యుమ్ క్లీనర్స్ లేకపోవడం వల్ల క్యాబిన్ పరిశుభ్రంగా లేక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అదేవిధంగా పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు కొంగర రవీందర్, ఆకుల రాజయ్య, గజ్జి ఓదెలు, ఎలకపల్లి సదయ్య, అబ్బు శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య, కర్క శ్రీనివాస్, బాలయ్య, డి.శ్రీనివాస్, చల్ల శ్రీనివాస్, నూనె సదానందం, కుమారస్వామి తదితరులున్నారు.



# నేరాలు-దారుణాలు

## జమ్మికుంటలో ముమ్మరంగా వాహన తనిఖీలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఎలక్షన్ కోడ్ నేపథ్యంలో జమ్మికుంట సిఐ బర్పాటి రమేష్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గణేష్ నగర్ వద్ద ఎస్ఐ శ్రీధర్ వాహన తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా అధిక మొత్తంలో డబ్బులను తీసుకెళ్ళి నట్లయితే సీజ్ చేస్తామని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఏఎస్ఐ చంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ రెడ్డి, మదన్ లాల్, సిబ్బంది, బిఎస్ఎఫ్ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ కేసుపై ఎసిపి విచారణ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గత నెల 20వ తేదీన రామగిరి మండలం వెంకట్రావుపల్లి గ్రామ పంచాయతీకి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్‌పై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుపై గోదావరిఖని ఎసిపి తుల శ్రీనివాస రావు గురువారం విచారణ చేపట్టారు. 19వ తేదీన పంచాయతీ కార్యాలయానికి గ్రామ ప్రత్యేకాధికారిని కలవడానికి కండే లక్ష్మయ్య వెళ్లగా, అక్కడే ఉన్న గ్రామానికి చెందిన బుర్ర ముత్యాలు గౌడ్ లక్ష్మణ్‌ను కులం పేరుతో దూషించి దాడి చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయంపై ఎసిపి సాక్షులైన పంచాయతీ కార్యదర్శి రమాదేవి, బూడిద సమ్మయ్య, ఎండి.అన్వర్, తాడెం చంద్రయ్య, నరేష్‌లను విచారించారు. ఎసిపి వెంట గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్, ఎస్ఐ చంద్రశేఖర్, కానిస్టేబుల్ ప్రవీణ్, అమ్రోజ్‌లు ఉన్నారు.

## కుక్కలగుడూర్‌లో స్వతంత్ర అభ్యర్థి సత్యనారాయణ ప్రచారం

పాలకుర్తి, ప్రభాతవార్త.

రామగుండం మాజీ శాసన సభ్యులు, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ బుధవారం రాత్రి పాలకుర్తి మండలంలో ప్రచారాన్ని నిర్వహించారు. రామగుండం నియోజక వర్గాన్ని తాను ఎంతో అభివృద్ధి వైపు పయనింపజేశానని, తాను శాసన సభ్యునిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి తప్ప, కొత్తగా జరిగిన అభివృద్ధి కావడం లేదని అన్నారు. ప్రణాళిక, వ్యూహంతో అభివృద్ధి పనులను గ్రామాల వారిగా చేపట్టడం జరిగిందని సోమారపు సత్యనా రాయణ అన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి తన హయాంలో సంక్షేమ పథకాలు అందించానని ఆయన చెప్పుకు వచ్చారు. త్వరలో జరుగబోయే శాసన సభ ఎన్నికల్లో తాను స్వంతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్నానని, మరోసారి తనకు అవకాశం కల్పిస్తే నియోజక వర్గాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్తానన్నారు. పలువురు మహిళలు సోమారపు సత్యనారాయణకు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తికి చెందిన పత్తి సంజీవ్ తదితరులున్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL.FAMILY COURT MEDCHAL-MALKAJGIRI, AT KUSHAIGUDA**
**F.C.O.P. NO. 42 OF 2023**

Between:
Shahnaz Begum, W/o Mohammad Abdul Wajid @"Dhoom Khalid"
**.....Petitioner**
AND
Mohammad Abdul Wajid @ Dhoom Khalid
**..... Respondent**

**NOTICE**

Mohammad Abdul Wajid @ Dhoom Khalid, S/o Mohammad Abdul Wahab, Age: 40 years, Occ: Pvt. employee,R/o H.No. 6-2-581, Hussainpura, Karima nagar, Left Plank katta Rampur Karimangar, Telangana – 505001Cell: 7887533969.

Please take notice that the petitioner filed above **FCOP 42 of 2023** for divorce and permanent alimony. The above matter is posted on 24-11-2023 for your appearance. Therefore you are hereby requested to appear before the Hon'ble Addl Family Court, Medchal-Malkajgiri District at Kushaiguda on **24-11-2023 at 10.30 a.m.,** in Person or by an Advocate duly instructed failing which the matter will be heard and determined in accordance with law.

//By order of the court//
**P. RADHIKA SHARMA**
Advocate
# H.No. 8-15/2, Road No.3,
Medipally, M-M District
Telangana -500098.

# ఏం చేశారని ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు



కోరుట్ల, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుట్ల నియోజకవర్గానిక ఏం చేశారని ఎన్నికల ప్రచారానికి వస్తున్నారని ముఖ్యమంత్రిని నిలదీసిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జరిగినటువంటి 2014, 2018 శాసన సభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా ముత్యంపేట్ నిజాం చక్కెర ఫ్యాక్టరీ స్వాధీనం చేసుకొని పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే నడిపిస్తామని ఇది కేవలం 100రోజుల్లోనే పూర్తి చేస్తామని చెప్పి ఉద్యోగులకు భద్రత కల్పిస్తామని చెప్పి హామీ ఇచ్చి నడుస్తున్న ఫ్యాక్టరీని పూర్తిగా మూసివేసి యంత్రాలన్నీ తుప్పుపట్టేలా తయారు చేశారని, అలాగే దళితులకు మూడెక రాలు ఇస్తానని అలాగే నిరుద్యోగులకు నిరు ద్యోగ భృతి హామీ కల్పిస్తామని దళిత బందు ఇస్తామని, బీసీ బందు ఇస్తామని కేజీ టూ పీజీ మండల కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని చెప్పి హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలబెట్టు కోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో జువ్వాడి రత్నాకర్‌రావు ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పశువైద్య కళాశాలను ఏర్పాటు చేశారన్నారు. ముత్యంపేట్‌లో స్వర్గీయ వర్ధినేని వెంకటేశ్వర్‌రావు నిజాం షుగర్ ఫ్యాక్టరీ నిర్మించాలని, అప్పటి ప్రభుత్వ కోరుట్లలో ఇంజనీరింగ్ కళాశాల మంజూరీ చేసిందని, ప్రైవేట్ భాగస్వామ్యంలో స్థానిక ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఇక్కడ ఏర్పాటు చేసి దాన్ని తీసుకెళ్లి హైదరాబాద్‌లో పెట్టుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో తాము వైద్య కళాశాల ఏర్పాటు చేస్తే ఉన్న కళాశాలను స్థానిక ప్రస్తుత ఎమ్మెల్యే తరలించకపోయాడన్నారు.

# నేడు కోరుట్లకు సీయం కేసీఆర్

**-ప్రజా ఆశీర్వాద సభకు సర్వం సిద్ధం**
**- కేసీఆర్ కాలనీ పక్కన సభ**
**- 50వేల పైగా హాజరు**



కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారు. సాయంత్రం 4గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరు కానుండగా పట్టణ శివారులోని కేసీఆర్ కాలనీ, పెద్దగుండు సమీపంలో ఆశీర్వాద సభకు సర్వం సిద్దమైంది. కోరుట్ల నియో జకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సభ స్థలిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లు మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభకు సుమారు 50వేల నుండి 70వేల వరకు హాజరుకానున్నారని, ఈ సభకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సభకు కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, కోరుట్ల పట్టణ, మండలాలకు చెందిన పెద్ద ఎత్తున సభకు హాజరుకావాలని కోరుతున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూంరెడ్డిలతో పాటూ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దుంపేట్, భూషణ్‌రావుపేట్ గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాల ఆకర్షితులై మార్క్‌ఫెడ్ మాజీ ఛైర్మెన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. దుంపేట్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల సంఘ సభ్యులు, భూషణ్‌రావుపేట్‌కు చెందిన పద్మశాలీ సంఘ సభ్యులు బీఆర్ఎస్‌కే ఓటు వేస్తామని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీఛైర్మెన్ గుండారపు సౌజన్యగంగాధర్, నాయకులు వర్దినేని నాగేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, నాయకులు గడీల గంగాప్రసాద్, లతపురుషోత్తం, రమేష్, ఆంజనేయులు, రఫీ, వేణుగోపాల్, శ్రీను, రాకేష్, రామకృష్ణ, శ్రీనివాస్, గంగారెడ్డి, రాజు, సంతోష్‌రెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోరుమల్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త



మండలంలోని పోరుమల్ల గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని జడ్పీ వైస్ చైర్మెన్ వొర్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవిరాజరత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు అందరు కష్టపడి వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును గెలుపించి మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సీయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నారాయణగౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మిట్టపల్లి భూమారెడ్డి, గుండ్లపల్లి సర్పంచ్ సంపత్‌కుమార్, నాయకులు తోకల రవి, వంశీరావు, మహ్మద్ అజిమొద్దీన్, తిరుపతి, సాయి, మధు, రాజేందర్, జలేందర్, మహేష్ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీతో సబ్బండ వర్గాలఅభివృద్ధి..

**-కనగర్తిలోఆరు గ్యారంటీల పథకం పై ప్రచారం**
**-కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా**

కోనరావుపేట,ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా అన్నారు. గురువారం కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకం పై ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి గెలిపించాలనీ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీల పథకం ప్రజలు స్వాగతిస్తున్నారని అన్నారు. గ్యారంటీల పథకం ప్రజల్లోకి మరింతా వెళ్లేలా గడపగడపకు చేరేలా ప్రచారం చేపట్టామన్నారు. జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే



తాము చెప్పిన ఆరు గ్యారం టీలు అమలు చేస్తామన్నారు. ప్రజలు మెచ్చే పాలను కాంగ్రెస్ పార్టీ చెపడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయన వెంట కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్, నందయ్య గౌడ్, శ్రీనివాస్, ఎల్లయ్య, రవీందర్‌రెడ్డి, దేవరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నర్సింగరావును ఎమ్మెల్యేగా గెలుపించాలని కోరుతూ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్‌రావు హయంలో ఎంతో అభివృద్ధి జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ 6హామీలతో ప్రజల ముందుకు వస్తుందని ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుమల గంగాధర్‌గౌడ్, ఎంఎ. నయీం, మేకల నర్సయ్య, నసీర్, ఆయూబ్, కబీర్, అమస్, అతిక్, వాజిద్, బారీ, ఫాజిల్ రేయాన్ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దుంపేట్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి ప్రచారం చేస్తుంటే ఎక్కువ శాతం ప్రజలు మాకు ఇల్లు, మాకు రేషన్ కార్డులు లేదని, పెన్షన్‌లు రాలేవని బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రవేశపెట్టిన 6గ్యారేంటీలు తప్పకుండా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రాయికల్ : గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 3వ వార్డు ఇందిరానగర్ కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు పథకాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో జగిత్యాల ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మ్యాకల రమేష్, నాయకులు నర్సయ్య, భూమయ్య, భూమారెడ్డి, రవీందర్‌రెడ్డి, భూమయ్య, మున్ను, షకీర్, మొబిన్, నర్సింహారెడ్డి, భూమయ్య, అశోక్, రాంకి, దివాకర్‌రెడ్డి, మహిపాల్‌లు పాల్గొన్నారు.

## సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొండగట్టు వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... రైతులు కేంద్రం వద్ద ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలని అంతేగాకుండా ఇక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం దత్తత అధికారి అశోక్ కుమార్, కార్యదర్శి పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్
- జగిత్యాలలో 4500 డబుల్ బెడ్‌రూం
- ఇండ్లు కట్టి ఇచ్చినాం

ఎమ్మెల్సీ ఎల్.రమణ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ ఫేక్ గ్యారంటీలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తుందని,సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు లైఫ్ గ్యారంటీ ఇస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణ బూత్ కమిటీ,ముఖ్య నాయకుల సమావేశాన్ని జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ఎల్.రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజ య్ కుమార్,మాజీ మంత్రి రాజేశంగౌడ్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్,గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్‌లు హాజరై పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించాల్సి న వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కరోనా వల్ల రెండు సంవత్సరాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు సాధ్యం కాలేదని,కాని చివరి రెండున్నరేళ్లలో జగిత్యాలను రూ.1200 కోట్ల నిధులతో అన్ని రంగాల్లో అద్భుతంగా తీర్చిదిద్దామని, ప్రతి కుల సంఘానికి, ఆలయాలకు,మహిళా సంఘాలకు నిధులు కేటాయించామని,మరి కాంగ్రెస్,బిజెపి జగిత్యాలకు ఏం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో యువత మొత్తం బిఆర్ఎస్‌వైపే ఉందని,నిత్యం వందలాది మంది పార్టీలో చేరడమే దీనికి నిదర్శనమన్నారు.పోల్ మేనేజ్ మెంట్ సక్రమంగా లేకపోవడం వల్లనే 2014 ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చిందని,దీనికి సరిదిద్దుకొని 2018లో భారీ మెజార్టీతో గెలుపొందానని,బూత్ కమిటీలు,వార్డు ఇంచార్జీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,నాయకులు,క్లస్టర్ ఇంచార్జీలు అందరు 28 రోజులు సమన్వయంత పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు.

**ఇందిరమ్మ కాలనీతో జీవన్‌రెడ్డి ఫెయిలైన చోట అద్భుతంగా ఇండ్లు నిర్మించి ఇచ్చినాం -ఎమ్మెల్సీ ఎల్.రమణ**

నూకపల్లి అర్బన్ కాలనీలో జీవన్‌రెడ్డి డబ్బా ఇండ్లు కట్టించి ఘోరంగా ఫెయిల్ అయ్యారని,కానీ మనం అదే స్థలంలో 4500 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టి లబ్దిదారులకు అందజేశామని,ఈ ఘనత మొత్తం ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కే దక్కుతుందన్నారు. సంజయ్‌కుమార్‌ను రెండో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు.అప్పగించిన పనిని కమిట్‌మెంట్‌తో క్రమశిక్షణతో చేస్తే ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు.

**నేషన్ హైవేకు నిధులు తెస్తే కోర్టుకు పోయి స్టే తెచ్చిండు -మాజీ మంత్రి రాజేశంగౌడ్**

మంత్రిగా ఉన్న సమయంలో నిజామాబాద్-జగిత్యాల మార్గంలో వెళ్తున్న జాతీయ రహదారి అభివృద్ధికి నిధులు తెస్తే పనులు ఆపేందుకు జీవన్‌రెడ్డి కోర్టుకు పోయి స్టే తెచ్చిన ఘనత అతనిదన్నారు.జగిత్యాలను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మారు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని,జగిత్యాల కార్యకర్తలు,క్యాడర్ మొత్తం సంజయ్ సైన్యమని,కదన రంగంలో కదలాడే సైనికుల్లా క్షేత్ర స్థాయిలో పనిచేసి రెండోసారి గెలిపించాలన్నారు.జగిత్యాల పట్టణంలో 2018లో 51 వేల ఓట్లు పోల్‌కాగా,డా.సంజయ్‌కుమార్‌కు 35 వేల ఓట్లు పడ్డాయని 75 బూత్‌లుండగా 28 బూత్‌లతో లీడింగ్ వచ్చిందని,ఈ మారు 80 శాతం ఓట్లు కారుగుర్తుకు పడేలా చేసి డా.సంజయ్‌కుమార్‌ను రెండోసారి గెలిపిస్తామని బిఆర్ఎస్ జగిత్యాల పట్టణాధ్యక్షుడు గట్టు సతీష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్‌ము జాహిద్,ఆర్‌టిఏ జిల్లా మెంబర్ సుధాకర్‌రావు, సీనియర్ నాయకులు సంజీవరావు, సతీష్‌రాజ్, వాసాల వెంకన్న,ఎఎంసి మాజీ చైర్మన్ శీలం ప్రియాంక ప్రవీణ్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఉప అధ్యక్షులు ఒల్లెం మల్లేశం,దుమాల రాజ్‌కుమార్, తాజ్,కౌన్సిలర్‌లు,కో ఆప్షన్ సభ్యులు,సీనియర్ నాయకులు, బిఆర్ఎస్ పట్టణ విభాగం,అనుబంధ విభాగాల కార్యవర్గ సభ్యులు వార్డు నాయకులు భూత్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కనికరం లేని కొడుకులకు,కోడళ్లకు కౌన్సిలింగ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులు,కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులు చేసుకోవ డానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు.గురువారం అసోసియేషన్ కార్యాల యంకు ఆ కొడుకులు,కోడళ్లను ఆ తల్లిదండ్రుల అభ్యర్థనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించి,తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురిచేస్తే ట్రిబ్యునల్ అధికారి ఆర్డీవో 3 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రులు పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని కౌన్సిలింగ్ చేశారు.జిల్లా కేంద్రానికి చెందిన కంభం లక్ష్మిని ఆమె పెద్ద కుమారుడు పోషించడం లేదని పెద్ద కోడలు,చిన్న కోడలు వేధింపులకు గురిచేస్తున్నాదని,ధర్మపురి మండల కేంద్రానికి చెంది జగిత్యాలలో అద్దెకు ఉంటున్న తల్లిదండ్రులు బండ నర్సయ్య,సావిత్రిలను జగిత్యాలలోనే వ్యాపారం చేసుకుంటున్న ఇద్దరు కుమారులు,కోడళ్లు వేధింపులకు గురిచేస్తున్నారని, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్‌కు ఫిర్యాదు చేయడంతో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వి.ప్రకాష్‌రావు,పట్టణ అధ్యక్షుడు పి.సతీష్‌రాజ్, ఎండి యాకూబ్,తదితరులు ఆ కనికరం లేని కొడుకులు,కోడళ్లకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో వారు ఆ తల్లిదండ్రులను పోషిస్తామని,లేకుంటే తమపై చట్ట ప్రకారం ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవోకు కేసు దాఖాలు చర్యలు తీసుకోవాలని ఒప్పంద పత్రం రాసిచ్చారని జిల్లా తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు.ఈ కౌన్సిలింగ్‌లో సీనియర్ సిటిజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,ఎండి యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు,సతీష్‌రాజ్,కొయ్యడ సత్యనా రాయణ,బొబ్బాటి కరుణ,విజయ లక్ష్మి,కొడుకులు, కోడళ్లు,తల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.

అర్హులైన ప్రతీ ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ జిల్లా సాంస్కృతిక కళాకారులు గురువారం మండలంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆట పాటల ద్వారా సాంస్కృతిక సారథి కళాకారులు బసంతనగర్, పాలకుర్తి, తక్కళ్లపల్లి గ్రామాల్లో ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి అరుణ శ్రీ ఆధ్వర్యంలో ఈ కళాకారుల బృందం జిల్లాలో గ్రామాల వారిగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ఎవరికి వారు వ్యక్తిగతంగా బాధ్యతగా తీసుకొని తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని, పోలింగ్ శాతాన్ని పెంచాలని, ఆట పాటల రూపంలో కళాకారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాణి, సూపర్ వైజర్లు విజయ, సువర్ణతోపాటు కళాకారులు ఈదునూరి పద్మ, దయానర్సింగ్, వెంకటస్వామితోపాటు అంగన్‌వాడీ వర్కర్లు రామలక్ష్మి, ఆయాలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## గణితంలో పిహెచ్‌డి పొందిన జగిత్యాల వాసి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యసిస్తున్న జగిత్యాలకు చెందిన గంగిపెల్లి చంద్రశేఖర్ గణితంలో పిహెచ్‌డి పట్టాను పొందారు.గణితంలో ఫ్లూయిడ్ డైనమిక్ ఏరియా అనే సబ్జెక్టులో స్టెబిలిటీ అనాలసిస్ ఆఫ్ సర్క్యులర్ రిలేజ్ ప్రాబ్లమ్స్ పై తీసిస్ సమర్పించి తన గైడ్ డా.వెంకటలక్ష్మికి అందించి పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.ఇటీవలే ఉస్మానియాలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో హైదరాబాద్ ఆదోబ్ సిఈవో సంతన్ నారాయణ్,విసి,గవర్నర్ చేతుల మీదుగా పిహెచ్‌డి పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా గంగిపెల్లి జగదీశ్వర్,పృథ్వీరాజ్,శంకర్,దినేష్,వినోద్,రాకేష్,సాయినాథ్,సాయికృష్ణ,రాజేష్,రమేష్,వేణుమాధవ్,పవన్,చిన్న రమేష్,వేణు,సుధాకర్‌లు అభినందనలు తెలిపారు.

## ధర్మపురి బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ సభకు వెళ్లిన ముంజంపల్లి కార్యకర్తలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో ముంజంపల్లి గ్రామం నుండి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బుచ్చిలింగం ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీ నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లడం జరిగింది.

## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన దళిత సంఘం సభ్యులు 50 మంది గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్‌గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి,కొండగట్టు ఆలయ ధర్మకర్త ఒల్లాల లింగాగౌడ్,మల్యాల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుకూర్,నాయకులు బైరి వెంకటి,మొగిలిపాలెం రమేష్,తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభంపై సిఎం స్పష్టమైన హామీ ఇవ్వాలి

**-చెరుకు ఉత్పత్తిదారుల రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని ఇక్కడి ప్రాంత చెరుకు రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ హామీ ఇచ్చిన తర్వాతే నేడు కోరుట్లలో జరిగే బహిరంగ సభకు సిఎం కెసిఆర్ రావాలని చెరుకు ఉత్పత్తిదారుల రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి తెలిపారు. గురువారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మామిడి నారాయణరెడ్డి చెరుకు రైతులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చి అసెంబ్లీ ఎన్నికలలో గెలిచి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూతపడిన షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడం మాటే మరిచిపోయారాని ఆవేదన వ్యక్తం చేశారు. షుగర్ ఫ్యాక్టరీ తెరిపించకపోవడంతో దాన్ని నమ్ముకున్న వందలాది మంది చెరుకు రైతులు, ఫ్యాక్టరీలో పని చేసిన సిబ్బంది రోడ్డున పడ్డారాని తెలిపారు. ఇప్పటికైనా ఈ ప్రాంత చెరుకు రైతులకు షుగర్ ఫ్యాక్టరీపైన స ్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని యెడల గత పార్లమెంట్ ఎన్నికలలో రైతులు నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు పోటీ చేసిన విధంగానే కోరుట్ల అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడి ప్రాంత చెరుకు రైతులు అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేస్తారాని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు నాయకులు గురిజెల రాజరెడ్డి, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, చెరుకు రైతు సంఘం ఉపాధ్యక్షుడు ఎలిసె పాపన్న, రైతులు తీగల ఆశోక్, గుజ్జుల నర్సా రెడ్డి, జంగిలి నడ్పి నర్సయ్య, నూతుల లింగన్న నల్ల దేవయ్య, దెశెట్టి రాజరెడ్డి, బద్దం సత్యరెడ్డి, కాట పెద్దిరెడ్డి, గంధం చిన్న రాజన్న, కార్మికులు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పకుండా అభివృద్ధి చేస్తాం

**- నేను తెలంగాణ ఉద్యమకారుడిని**
**- హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్**

సైదాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణలో ప్రాంతంలో బిఆర్ఎస్ అభివృద్ధి ఏమి లేదని, ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అన్నారం. గురువారం సైదాపూర్ మండలంలోని ఆకునూర్, రాయికల్, బొమ్మకల్, అమ్మనగుర్తి, గుండ్లపల్లె గ్రామాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వంమే చేసిన అభివృద్ధి మాత్రమే ఉందని, ప్రస్తుత ఎమ్మెల్యే అమ్మనగుర్తి గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఎందుకు నిర్మించలేదని, ఈ ప్రాంతానికి బిటీ రోడ్ల సౌకర్యాలు ఎందుకు చేయలేదని అన్నారు. గుండ్లపల్లి, అమ్మనగుర్తి, బొమ్మకల్, రాయికల్, ఆకునూర్ గ్రామాలు హుస్నాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలు కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు మాట తప్పకుండా అమలు చేస్తామని చెప్పారు. పలు గ్రామాల నుంచి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. సైదాపూర్ మండలం లోని అమ్మనగుర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పూదరి ప్రభాకర్ గౌడ్, బిఆర్ఎస్ వార్డు సభ్యులు లంకదాసరి స్వప్న రాజు, పూదరి బుచ్చయ్య గౌడ్, అమ్మనగుర్తి ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు లంకదాసరి సంపత్, బిఆర్ఎస్ నాయకులు పూదరి తిరుపతి గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు, గౌడ సంఘం అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిప్పారావు సంపత్, గ్రామశాఖ అధ్యక్షులు గోనెల స్వామి ఆధ్వర్యంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ అందరికి శాలువాతో సత్కరించి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ కదిరి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు న్యాదండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం సమక్షంలో యువకులు పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి, ముత్యంపేట మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి తో పాటు మరంపల్లి గంగాధర్, నక్క అనిల్, సాయి, సంజీవ్, మారుతి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## బిఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అభ్యర్థి

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో గురువారం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె ప్రశాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా హజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలతో బహుజనులకు ఒరిగిందేమి లేదని, బహుజనల అధికారంతోనే బహుజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంగల కుమార్, జిల్లా ఇంచార్జీ రవీందర్, స్వప్న, రామస్వామి, పవన్, సదానందం, శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని వెంకట్రావ్‌పేట్ శివారులోని టాటా స్రైవ్ స్కిల్ ట్రైనింగ్ సెంటర్‌లో మహిళ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో, మహిళ సాధికారత వంటి పలు ఆంశాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే ప్రతి విషయంలో స్పష్టతమైన అవగాహన పెంచుకుంటూ ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కూడిన ఆలోచనలు కల్గి ఉండాలాలని అప్పుడే భవిష్యత్‌పై అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ తిరుమల దేవి, తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న ను దర్శించుకున్న హనుమాన్ పీఠాధిపతి

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని గురువారం విజయ వాడకు చెందిన శ్రీ హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గా ప్రసాద్ స్వామి దర్శించుకున్నారు. 2024 జనవరి 21 రోజున తిరు మల తిరుపతి దేవ స్థానం ఆధ్వర్యంలో జరుపతలపెట్టిన కోటి హనుమాన్ చాలీసా పారాయణం మహా యజ్ఞం ఒక లక్ష మందితో ప్రచార రథాలతో మారుమూల గ్రామాల పర్యటన నిమిత్తంలో భాగంగా ఆయన కొండగట్టు ఆలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతి కి ఆలయ అర్చకులు అధికారులు సాంప్రదాయ రీతిలో తీర్థ ప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ ఈవో బుద్ధి శ్రీనివాస్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

# కరాటే శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**-హెచ్ఎం రాజన్న**

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



కరాటే శిక్షణ తరగతులను ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నవంబర్ 1 నుండి మూడు నెలల నిర్వహించే కరాటే శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్‌లో హెచ్ఎం రాజన్న కరాటె శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మూడు నెలల పాటు నిర్వహించే కరాటే శిక్షణను కరాటే మాస్టర్ పసునూరి అవినాష్ విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు కరాటే ఆత్మ రక్షణకే కాకుండా శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంచుతుందని తెలిపారు. ప్రభుత్వం అందించే కరాటే శిక్షణతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటింటా గర్భిణీ స్త్రీల సర్వే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో మల్లాపూర్ వైద్యాధికారి వాహిని ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్ళి గురువారం గర్భిణీ స్త్రీలపై సర్వే చేపట్టారు. అనంతరం వారికి పౌష్టికాహారం భుజించాలని, శుచి శుభ్రత పాటించాలని, తేలికపాటి వ్యాయమం చేయాలని, బరువైన పనులు చేయవద్దని, ఎల్లప్పుడు సంతోషంగా, ఆనందంగా ఉండాలని, తదితర ఆరోగ్య సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామ్మోహన్‌రావు, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎఎన్ఎం పద్మ, సామాజిక వేత్త విష్ణువర్ధన్, రాజు, కొండ గణేష్, దువ్వ నవీన్, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ గుడికి విరాళం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో పునర్నిర్మాణం చేపడుతున్న ముత్యాల పోచమ్మ ఆలయానికి మల్యాల గీత కార్మిక సంఘం నాయకులు కాలికంటి రాజశేఖర్ అందజేశారు. ఈ సందర్భంగా గురువారం ఆలయ ప్రధాన గేటు నిర్మాణ పనులకు గాను రూ. 31,116 లను ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మల్యాల గీత కార్మిక సంఘం అధ్యక్షులు యాగండ్ల సుమన్ గౌడ్, ఎల్లల జనార్ధన్ రెడ్డి, బూడ గోవర్ధన్, రాజేశ్వర్ రెడ్డి, సాయిలు, నరేష్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల అభివృద్ధి

**-సిరిసిల్లలో ఆరు గ్యారంటీల పథకం పై ప్రచారం**
**-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మహేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త, సిరిసిల్ల బ్యూరో:



కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కెకె మహేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకం పై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టి ఆరు గ్యారంటీల పథకం ప్రజలు స్వాగతిస్తు న్నారని అన్నారు. గ్యారంటీల పథకం ప్రజల్లోకి మరింతా వెళ్లెలా గడపగడపకు చేరేలా ప్రచారం చేపట్టామన్నారు. జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తాము చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారు. ప్రజలు మెచ్చె పాలను కాంగ్రెస్ పార్టీ చెపడుతుం దన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి, కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఓటు వేసి గెలిపించాలన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# రాజన్న సిరిసిల్ల వార్త



## సెంటినరికాలనిలో జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని సెంటినరికాలని లోని జోన్2 లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో మరియు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ చేసిన సేవలపై ఆ పార్టీ శ్రేణులు ఇంటింటా ప్రచారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్,టీబీజీకేఎస్ ఆద్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని,ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్ ను భారి మెజార్టితో గెలిపించుకోవాలని అభ్యర్థిస్తున్నారు.నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే పుట్ట మధూకర్ ప్రజలకు అనేక సేవలతో పాటు ప్రభుత్వ పథకాలను అందించారని వివరించారు.ఆపదలో ఉన్నా అంటే నేనున్నాననే నాయకుడు పుట్ట మధూకర్ అని,కాబట్టి మళ్ళీ గెలిపించుకుంటే మనమే బాగుపడుతామంటూ ఓటర్లకు వివరించారు.అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం,సీఎం కేసీఆర్ గొప్పగా ఆలోచన చేసి ప్రజా అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ప్రభుత్వ ఫలాలు అందని గడప లేదన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని వారు స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మధును గెలిపించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశాలిలతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవు

**చేనేత ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు రాబోలు వీరమోహన్**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

పద్మశాలిలతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని చేనేత ఐక్యవేధిక రాష్ట్ర అధ్యక్షులు రాబోలు వీరమోహన్ హెచ్చరించారు. గురువారం జిల్లా కేంద్రంలోని లహరి గ్రాండ్ కళ్యాణ మండపంలో హిందు సంస్కృతిక సమితి జిల్లా అధ్యక్షులు పత్తిపాక సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలిల ఆత్మగౌరవ సభకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, కొండ లక్ష్మణ్ బాపూజీకి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ సిరిసిల్లలో ఎన్నడూ కూడా పద్మశాలిలకు నాయకత్వం లేదని, స్థానికుడు కానివాడు మన ఓట్లతో మనపై అధికారం ఎందుకని ప్రశ్నించారు. పద్మశాలిలకు చెందిన మా సీటు మాకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంతకాలం పద్మశాలిలకు అన్యాయం చేశారని, ఐదు ఇండ్లు కలెక్టరేట్‌లో పెట్టి ఇటివల ప్రారంభించారని ఎద్దేవ చేశారు. సిరిసిల్లలోని నేతన్నలకు అనేక సమస్య లున్నాయని, బతుకమ్మ చీరల పేరుతో చేనేతల బతుకులు ఆగం చేశారని ఆరోపించారు. స్దానిక పద్మశాలిలు ఈ సారి మార్పును కోరుకుంటు న్నారన్నారు. మార్పు నాంది ప్రస్తావన చేస్తూ ఒక యవకుడైన సురేష్ ఎమ్మెల్యేగా పోటీకి రావడాన్ని అభినందించారు. మన సామాజిక వర్గాన్ని మనమే ఎలుకోవాలని ముందుకు వచ్చిన సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ పద్మశాలి వర్గానికి చెందిన వారు పోటీలో ఉన్న వారిని భారీ మెజార్టీతో గెలుపించుకోవాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి పత్తిపాక సురేష్ మాట్లాడుతూ నాయకుడు మనవాడయితే చందాలు అడుక్కునే అవసర ముండదన్నారు. వాళ్లకు సద్దికూడు కూడా మనమేపెట్టామని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో పారాయివాడు పాలిస్తున్నాడని, సిరిసిల్ల నేలతల్లి బాధపడుతుందన్నారు. మనోడు నాయకుడయితే అన్ని సమస్యలు మనమే తీర్చుకోవచ్చునని,



పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన మన ఓటు మనం వేసుకుంటే మనమే గెలుస్తామన్నారు. చుట్టపొన్ని నమ్ముతున్నాము, ఇంటి మనిషి ఒక సారి నమ్మి ఓట్లేసి గెలిపించాలని కోరారు. వయస్సు చిన్నదయిన అనుభవం పెద్దదని చావు కార్యక్రమాలు చేయడానికి కూడా సౌకర్యాలు లేవని, స్ధానికుడు నాయకుడు అయితే స్ధానిక సమస్యలు తీరుతాయన్నారు. ఒక్కసారి అవకాశం కల్పించాలని, ఏమి చేయకపోతే నేనే రాజీనామా చేస్తానన్నారు. స్ధానికుడైన తనకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్ధించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున పద్మశాలి సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలకు ఓటు హక్కుపై అవగాహన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:




ఓటు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యతని అన్నారు. మండలంలోని అయిలాపూర్ గ్రామంలోని మహిళలకు ఓటు హక్కుపై ఓటరు విద్య జిల్లా నోడల్ అధికారి లక్ష్మినారాయణ అవగాహణ కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి ప్రలోభాలకు లోంగదన్నారు.ఈ ఎన్నికల్లో జరిగే అవినీతిని నిరోధించడానికి సీ.విజిల్ యాఫ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మెంబర్ శ్రీనివాస్,కార్యదర్శి నవీన్,వీఓఎలు ,బిఎల్ఓలు,గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సిరిసిల్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత మంత్రి కెటిఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గంభీరావుపేట మండలం సముద్రలింగాపురం, తుర్కాసీపల్లి గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ మెనీఫెస్టోను ప్రజలకు వివరించారు. తెలంగాణ ఏర్పాటుకు పూర్వం, తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి, మళ్లీ అధికారంలోకి రాగానే చేసే పథకాలను నాయకులు ఇంటింటా వివరించారు. కెటిఆర్‌కు ఓటేసి భారి మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్ధించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతే రాజిరెడ్డి, సింగిల్ విండో ఉపాధ్యక్షులు రామాంజనేయగౌడ్, నాయకులు కమ్మరి రాజరాంలతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## బిఎస్‌పిలో పలువురి చేరిక

**- కండువా కప్పి ఆహ్వానించిన ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి నియోజక వర్గంలోని సుల్తానాబాద్ మండలం నుంచి కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు చెందిన పలువురు కీలక రాజకీయ నాయకులు బిఎస్‌పిలో చేరారు. బిఎస్‌పి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో వారు బిఎస్‌పిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్యతోపాటు ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి కౌన్సెలర్ పోతాని పురుషోత్తం, సుల్తానాబాద్ జడ్పిటిసిగా పోటీ చేసిన ఆరెపల్లి మధు, జూలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఒగ్గు మల్లేశం, వడకాపూర్ గ్రామ 1వ వార్డు మెంబర్ జెట్టి కుమార్, ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామ ప్రస్తుత వార్డు మెంబర్లు, 1వ వార్డు గరికాటి లక్ష్మి, 2వ వార్డు పూసల శంకరమ్మ, జూలపల్లి గ్రామ 6వ వార్డు మెంబర్ ఒప్పనపల్లి లక్ష్మి, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, పలువురు నేతలు చేరగా, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, అసెంబ్లీ మహిళా కో కన్వీనర్ దేశబోయిన అఖిల సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల బిఎస్‌పి నాయకులు మాచర్ల నవీన్, మాటూరి రవి తదితరులున్నారు తదితరులున్నారు.

## యువ సమ్మేళన పోస్టర్ ఆవిష్కరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఈ నెల 6న మంత్రి కెటిఆర్ తలపెట్టిన యువ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని జిల్లా యూత్ నాయకులు జక్కుల నాగరాజ్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో యువ సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున యువకులు సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి, సంతోష్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు ఎడబోయిన రత్నాకర్, ప్రధానకార్యదర్శి చిట్టెంపల్లి బిక్షపతిపటెల్, జిల్లా టీఆర్ఎస్వీ సికిందర్ ఆయా గ్రామశాఖ అధ్యక్షులు స్వామి, విష్ణు, శ్రీమన్, సతీష్, సాయిరెడ్డి, హరీష్, మహేందర్, రాకేష్, దేవేందర్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వండి.. ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** ఈ ప్రాంత మీ బిడ్డగా అడుగుతున్న ఒక్క అవకాశం ఇవ్వండి హుజురాబాద్ నీ మరో సిద్దిపేటలా తీర్చిదిద్దుతానని ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని అబాది జమ్మికుంట, మండలంలోని జగ్గయ్యపల్లి, పెద్దంపల్లి, మాచనపల్లి గ్రామాలలో హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కౌశిక్ రెడ్డికి ప్రతి గ్రామంలో అడుగడుగునా గ్రామస్తులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కౌశిక్ వెంటే మేము అంటూ నినాదాలతో ఒరెత్తించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బాగోగుల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనకపోతే సిఎం కేసీఆర్ రైతుల కోసం ప్రతి గింజను కొని రైతుల అకౌంట్ లోకి పది రోజులు డబ్బులు పంపిన నాయకుడు అని అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన కొత్త మేనిఫెస్టోతో ప్రతిపక్షాలకు చెమటలు పడుతున్నాయన్నారు. ఓటమి భయంతో ఇప్పటికే ప్రతిపక్షాలు చేతులెత్తేసాయని అన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్యేకు ఏడుసార్లు అవకాశం ఇచ్చిన అభివృద్ధి చేయలేదని, నాకు ఏడుసార్లు అవకాశం లేదు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, కేడిసిసి వైస్ చైర్మన్ పింగిళి రమేష్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కనపర్తి లింగారావు, జమ్మికుంట ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి వంశీధర్ రావు, పెద్దపల్లి సర్పంచ్ ఇల్లందుల అన్నపూర్ణ, మాచనపల్లి సర్పంచ్ బొజ్జం కల్పన, వార్డు కౌన్సిలర్లు దయ్యాల శ్రీనివాస్, పాతకాల రమేష్, గాజుల భాస్కర్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గట్టి ఝలక్

- బిఎస్‌పిలో చేరిన పెద్దపల్లి కీలక రాజకీయ నేతలు

- కండువా కప్పి ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు గట్టి ఝలక్ తగిలింది. పెద్దపల్లిలో కీలక రాజకీయ నేతలు కొందరు బిఎస్‌పి తీర్థం పుచ్చుకున్నారు. బిఎస్‌పి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో వారు బిఎస్‌పిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య, ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి కౌన్సిలర్ పోతాని పురుషోత్తం, సుల్తానాబాద్ జడ్పిటిసిగా పోటీ చేసిన ఆరెపల్లి మధు, జూలపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి ఒగ్గు మల్లేశం, వడకాపూర్ గ్రామ 1వ వార్డు మెంబర్ జెట్టి కుమార్, ర్యాకల్ దేవ్‌పల్లి గ్రామ ప్రస్తుత వార్డు మెంబర్లు, 1వ వార్డు గరికాటి లక్ష్మి, 2వ వార్డు పూసల శంకరమ్మ, జూలపల్లి గ్రామ 6వ వార్డు మెంబర్ ఒప్పనపల్లి లక్ష్మి, వివిధ గ్రామాల వార్డు మెంబర్లు, మాజీ వార్డు మెంబర్లు, పలువురు నేతలు చేరగా, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల దోపిడీ జెండాలు మోయలేక, నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది బిఎస్‌పిని ఆదరిస్తున్నారని అన్నారు. గడిలో ఉండి బానిసల్లా బతకడం కన్నా గుడిసెలో ఉండి రాజులాగా బతకడం మేలని అన్నారు. బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉషను భారీ మెజారిటీతో గెలిపించి, పెద్దపల్లి నుంచి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత పెద్దపల్లి వాసులందరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, అసెంబ్లీ మహిళా కో కన్వీనర్ దేశబోయిన అఖిల, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల బిఎస్‌పి నాయకులు మాచర్ల నవీన్, మాటూరి రవి తదితరులున్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు వ్యాయామం, క్రీడలకు కొంత సమయం కేటాయించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- సుల్తాన్పూర్ జడ్పిహెచ్ఎస్‌లో కిచెన్ గార్డెన్‌ను పరిశీలించిన కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా విద్యార్థులు కృషి చేస్తూ, చదువుతోపాటు వ్యాయామం, క్రీడలకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర ఆపటు చేసిన కిచెన్ గార్డెన్‌ను అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ప్రతి ఒక్కరూ జీవితంలో ఆశయం నిర్దేశించుకొని, దాన్ని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. సుల్తాన్‌పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుందని, కిచెన్ గార్డెన్ కోసం కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సుల్తాన్‌పూర్ గ్రామంలోని పల్లె దవఖానాను తనిఖీ చేశారు. తదనంతరం కలెక్టర్ గ్రామంలోన పంచాయతీ భవనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, అకాడమిక్ కో ఆర్డినేటర్ పిఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# తనిఖీల్లో జప్తు చేసిన కోటి 16 వేల 860 రూపాయలు పూర్తిగా విడుదల

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో నిర్వహించిన తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఆధారాలను సమర్పించిన వెంటనే విడుదల చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు కోటి 16వేల 860 రూపాయల నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, పూర్తి స్థాయి నగదు విడుదల చేసిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు నిర్వహించిన తనిఖీలలో 35లక్షల 54వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ జప్తు చేశామని, వీటిలో ఆధారాలు సమర్పించిన 34లక్షల 4వేల 664 రూపాయల విలువ గల ఆర్టికల్స్ విడుదల చేసామని, లక్షా 50వేల రూపాయల విలువ గల 30 డిజె బాక్స్‌లకు సరైన ఆధారాలు జిల్లా గ్రీవెన్స్ కమిటీకి ఇప్పటి వరకు సమర్పించకపోవడం వల్ల రిలీజ్ చేయబడలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 53 ఫిర్యాదు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1142 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

### రాజన్నను దర్శించుకున్న హనుమాన్ దీక్షా పీఠాధిపతి

# శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ



**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ రాజన్న క్షేత్రంను హనుమాన్ దీక్షా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ దుర్గాప్రసాద్ స్వామిజీ గురువారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజలు చేసుకొని, అద్దాల మండపంలో స్వామివారి కండువా, ప్రసాదం అందుకున్నారు. వారి వెంట ఆలయ ఏఈవో బ్రాహ్మణగారి శ్రీనివాస్, పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, సిరిగిరి శ్రీరాములు శ్రీనివాస్ రెడ్డి, ఆలయ అర్చకులు అప్పల భీమన్న, సిబ్బంది ఉన్నారు.

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్

**ఎలిగేడు, ప్రభాత వార్త:** విద్యార్థులు చదువుతో పాటు వ్యాయామం క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని రాణించాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ అన్నారు. గురువారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తో కలిసి సందర్శించి కిచెన్ గార్డెన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్ మాట్లాడుతూ.... విద్యార్థులు చిన్నతనంలోనే ఒక ఆశయం పెట్టుకుని బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. శాస్త్రవేత్తలు ప్రభుత్వ ఉన్నత స్థానాల్లో ఉన్నవారు వ్యాపారస్తులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఆ స్థాయికి చేరుకున్నారని పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారని, ప్రతిరోజు వ్యాయామం, ఆటలకు సమయాన్ని కేటాయించి చదువును నిర్లక్ష్యం చేయకుండా చదువుల్లో రాణించాలని కోరారు. సుల్తాన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పల్లె దవాఖానను పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు అయ్యేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాధికారి మాధవి, అకాడమి కో ఆర్డినేటర్ షేక్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సర్వేలన్ని కాంగ్రెస్‌వైపే ఉన్నాయి

- పెద్దపల్లి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- అధికార పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు చరమగీతం పాడే సమయం వచ్చింది

- పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** సర్వేలన్ని ఈసారి కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెబుతున్నాయని, అటు రాష్ట్రంలో, ఇటు పెద్దపల్లిలో ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు, మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు అన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పెద్దపల్లి నియోజక వర్గ ముఖ్య నాయకుల, బూత్ గ్రామ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజక వర్గంలో 290 బూతులు ఉండగా 2000 మంది కాంగ్రెస్‌కార్యకర్తలున్నారని, మొత్తం 2లక్షల 37వేల ఓటర్లు ఉండగా, కాంగ్రెస్ కార్యకర్తలు కనీసం లక్షల మందికి కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కొ ఇంటికి వెళ్లి వివరించాలని, ఆ దిశగా పార్టీ గెలుపు కోసం పని చేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అందరికీ న్యాయం జరిగిందని, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం, పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి పూర్తి అవినీతిమయంగా మార్చారని అన్నారు. కుటుంబ పాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పాలనలో పూర్తిగా విసిగిపోయి ఉన్నారని తెలిపారు. ఇక సంక్షేమం అందించే కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఏర్పడటం ఖాయమని అన్నారు. అధికార పార్టీకి, స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలు ఓటుతో చరమగీతం పాడే సమయం వచ్చిందని అన్నారు. ప్రతీ కార్యకర్త ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ ఆదిశగా ముందుకు సాగుతూ కాంగ్రెస్‌ను చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, జడ్పిటిసి వినుపాల ప్రకాష్ రావు, మాజీ జడ్పిటిసి యాట దివ్య రెడ్డి, కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య, సురేష్ గౌడ్, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎన్‌సీసీ జాతీయ స్థాయి శిబిరంలో పారమిత విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** అక్టోబర్ 23 నుండి నవంబర్ 1 వరకు హైదరాబాద్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సిసి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ క్యాంపులో కరీంనగర్‌లోని కమమ్మ తోటలోని పారమిత పాఠశాల ఎన్‌సిసి క్యాండెట్లు పాల్గొన్నట్లు పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేతి యువతలో జాతి సమైక్యతను, దేశభక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో పంజాబ్, హర్యాణ, హిమాచల్ ప్రదేశ్, చండీఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎన్‌సిసి క్యాడెట్ల మధ్య వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజమాబాద్ ఎన్‌సిసి గ్రూప్ హెడ్ క్వార్టర్ విభాగం నుండి పారమిత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పారమిత ఎన్‌సిసి క్యాడెట్లు పింగిలి విజికా రెడ్డి(కూచిపూడి నాట్యం), బూడిద రేవంత్ కౌశిక్(ఏఐఏపీ సంస్కృతి), గౌడ హృదయ్(వాయిద్యం), గజ్జెల అశ్విన్(ఎన్ఐఏపీ సంస్కృతి), అడ్ల హన్సిత్(ఎన్ఐఏపీ సంస్కృతి) పాల్గొని అత్యద్భుత ప్రదర్శన కనబరిచి పారమిత పాఠశాల ఎన్‌సిసి క్యాడెట్లను 9 తెలంగాణ ఎన్‌సీసీ బెటాలియాన్ కమాడింగ్ ఆఫీసర్ డానియల్ లాట్టమ్ అభినందించారు. ఈ పోటీలలో నిజమాబాద్ ఎన్‌సిసి గ్రూప్ నుండి 5 ఎన్‌సీసీ క్యాడెట్లు పారమిత పాఠశాల ఎన్‌సిసి క్యాడెట్లు కావడం గమనార్హం అన్నారు. ఈ క్యాంపులో పారమిత



ఎన్‌సిసి క్యాడెట్లను పారిమత పాఠశాలల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేక అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఏస్ఓడి తిరుపతిరావు, ఎన్‌సిసి అధికారి రాంసాయి, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# సర్వేలకు అంతచిక్కని ఓటర్ల నాడి

## - బిజెపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ఆశల పల్లకిలో ఊరేగిస్తున్న.. హుజురాబాద్ నియోజకవర్గ ఓటర్లు
## - ముగ్గురు మధ్య పోటా పోటీ

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఉద్యమాలకు పురిటిగడ్డగా వాసికెక్కిన కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం అటు విప్లవకారులను తయారు చేయడంలోను, కాకలు తీరిన రాజకీయ నేతలను తీర్చిదిద్దడంలోను హుజురాబాద్ మట్టిగడ్డ తెలంగాణ ఉద్యమంలో పురటిగడ్డ. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పురుడుపోసుకున్న నియోజకవర్గం హుజురాబాద్. రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, మరెన్నో సంక్షేమ పథకాలకు పుట్టినిల్లు అని చెప్పాలి. 1962సంవత్సరం రాజకీయాలు మొదలుకుని, నేడు 2023 నవంబర్ 30న జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ సాధారణ ఎన్నికల వరకు ఈ నియోజకవర్గంలోని ఓటర్ల నాడి రాజకీయ విశ్లేషకులకు.. సర్వే సంస్థలకు పోటీలో ఉన్న అభ్యర్థులకు అంతు చిక్కడం ఇక్కడ అంత ఆషామాషీ కాదు. ఈ నియోజకవర్గంలో నిజమైన ప్రజాస్వామ్యం ప్రతి ఎన్నికల్లోను విరబూస్తు ఉంటుంది. ఎన్ని రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు.. ఎంత మంది పోటీలో ఉన్న ఏవరు ఎన్ని సభలు, సమావేశాలు నిర్వహించిన ఎవ్వరు మనస్సులను నొప్పించకుండా అందరిని సంతృప్తి పరిచేవిధంగా మసలుకోవడమే హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల అభిమతం అని చెప్పకతప్పదు. ఇప్పుడు రేపు జరగబోయే సాధారణ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ప్రస్తుత హుజురాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్ 2004నుండి ఇప్పటి వరకు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, ఏనిమిదోవ సారి పోటీ చేయడానికి అనావాయితిగానే ఇక్కడ ప్రచారం ప్రారంభించారు. ఆరుసార్లు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన ఈటల రాజేందర్, రెండుసార్లు మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చ ంద్రశేఖర్‌రావు సహాకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపించాడు. ప్రగతిభవన్ మధ్య, ఈటల రాజేందర్ శామీర్‌పేట భవనం మధ్య ఏ పొరబొచ్చాలు వచ్చాయో కానీ, ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్యేగిరికి రాజీనామా చేసి బయటకు వచ్చారు. భారతీయ జనతా పార్టీలో తీర్థం పుచ్చుకున్న ఈటల రాజేందర్, 2021 ఆక్టోబర్ 30న జరిగిన ఉప ఎన్నిక ఒక్కమాటలో చెప్పాలంటే బ్రిటిష్ పార్లమెంట్‌కు అయ్యే ఖర్చు కంటే హుజురాబాద్ ఉప ఎన్నికలో ఖర్చు పెట్టిన సొమ్ము పెద్ద మొత్తమని, ఆర్థిక నిపుణులు లిఖితపూర్వకంగా పేర్కొన్న విషయం విధితమే. రాష్ట్ర క్యాబినేట్ మంత్రులు, ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం, ఎన్ని ఎత్తులు, జిత్తులు వేసిన ఈటల రాజేందర్ గెలుపును ఆపలేకపోయారు. 23వేల 8వందల 55ఓట్ల మెజార్టీతో ఈటల గెలుపొందడం హుజురాబాద్ రాజకీయ చరిత్ర తిరగరాసినట్లు అయింది. ఆనాటి నుండి ఈటల రాజేందర్ రెండు సంవత్సరాల పాటు ప్రజా అభివృద్ధి కార్యక్రమాలపై పాల్గొనలేదని, ప్రజా అభివృద్ధి పనులు చేపట్టలేకపోయారని, ప్రజలకు దూరంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర రాజకీయాలలో తలమునికలు అయ్యారని, ఎన్నో ఊహగానాలు నియోజకవర్గంలో చోటు చేసుకున్నాయి. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో ఈటల రాజేందర్ ఏనిమిదోవ సారి మమకారంతో హుజురాబాద్‌లో పోటీ చేయడం, ప్రతికారంతో గజ్వేల్‌లో సిఎం కేసిఆర్‌పై పోటీ చేయడంతో ఈ ప్రాంత ఓటర్లకు కొంత మేరకు నచ్చడంలేదు. ఈటల రెండువైపులా గెలిస్తే ఇక్కడ రాజీనామా చేస్తాడా.. అక్కడ రాజీనామా చేస్తాడా.. అన్న సందేహాలు ప్రజల్లో మెదులుతున్నాయి. ఈటల రాజేందర్ తిరిగి హుజురాబాద్‌లో గెలిచిన రాష్ట్రంలో మూడోవ సారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం చేపడితే హుజురాబాద్ నియోజకవర్గానికి జరిగే అభివృద్ధి ఏమిటని ప్రశ్నోప్రశ్నలు వేసుకుంటన్నారు. అయినప్పటికి ఇక్కడి ప్రజలకు ఈటలపై మమకారం తగ్గలేదు. మిగతా అభ్యర్తులపై ద్వేషం పెంచుకోలేదు. ఎవ్వరికి ఓటు వేయాలన్న డోలయామానంలో ప్రజలు ఊగిసలాడుతున్నారు. ఈటల రాజేందర్‌ను ఎలాగైన ఈసారి ఓడించి తీరాలన్న రాష్ట్ర ప్రగతి భవన్ ఆధేశాల మేరకు ఏరికోరి, ఎంపిక చేసుకున్న







విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్‌ను ఏ విధంగానైన ఈసారి డీ కొట్టడానికి కాలు దువ్వుతున్నాడే తప్ప వెనుకడుగు వేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు తనను గెలిపిస్తాయన్న పూర్తి ధీమాతో కౌశిక్‌రెడ్డి గత ఆరు మాసాలుగా కనివిని ఎరుగని రీతిలో గ్రామాలలో ప్రచారం కొనసాగిస్తున్నాడు. హుజురాబాద్ నియోజకవర్గానికి వెయ్యికోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతానని, ఓటర్లకు పూర్తి స్థాయిలో భరోసా ఇస్తున్నాడు. 2018లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కౌశిక్‌రెడ్డి 61వేల 121ఓట్లు సాదించిన కౌశిక్‌రెడ్డి ఈటల రాజేందర్ చేతిలో 43వేల 7వందల ఓట్ల తేడాతో ఓటమి పాలైయ్యారు. ఆ తదుపరి కా ంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీగా, ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు స్వీకరించి, హుజురాబాద్‌లో తనదైన రాజకీయ పావులు కదుపుతూ ముందుకు దూసుకెళ్తున్నారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లిన అన్ని వర్గాల ప్రజల ఆధారణ లభిస్తుంది. అశేశంగా ప్రజలు తరలివస్తున్నారు. సభలు విజయవంతం అవుతున్నాయి. కౌశిక్‌రెడ్డి ఆయన సతీమణి శాలిని రెడ్డి ప్రజలను ఓట్లు అడుగుతున్న తీరు అన్ని వర్గాల ప్రజలను ఆలోచింపజేస్తుంది. కొంగు చాచి అడుగుతున్న ఒక్కసారి ఆశీర్వదించండి అంటూ శాలినిరెడ్డి పిలుపు నియోజకవర్గ మహిళలను కలిచివేసింది. గత 40సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో అభ్యర్థులు ఎందరు పోటీ చేసిన, రెండు పార్టీల మధ్యన నువ్వా.. నేనా.. అనే విధంగా పోటీ జరిగేది. అలాంటిది రాజకీయ నేపథ్యం ఉన్న సింగాపూర్ రాజేశ్వర్‌రావు మనమడు ఒడితల ప్రణవ్‌బాబు చిన్న వయస్సులోనే అరంగేట్రం చేయడంతో హుజురాబాద్ రాజకీయాలు ఒక్కసారిగా కమ్ముకున్న మేఘాలు విచ్చుకుపోయాయి. విధ్యావంతుడు, చిన్నవయస్కుడు అయినప్పటికి రాజకీయాలలో పావులు కదుపుడంలో ఉద్దన్నుడు. దీనికి తోడు తెలంగాణ రాష్ట్రంలో అధికార ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తున్న ప్రజాపోరాటం అంత ఇంత కాదు. రాష్ట్ర నలుమూలాల కాంగ్రెస్ గాలి వీస్తుందంటూ గంట పదంగా చెబుతున్నారు. అదే గాలి హుజురాబాద్ నియోజకవర్గంలో ముఖ్యంగా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు కలవరిస్తున్నారంటే నియోజకవర్గంలో ప్రజలు ఎక్కడో ఒక చోట మార్పు కోరుకుంటున్నారు అన్న సంకేతాలు ప్రజల్లో బలంగా దూసుకుపోతున్నాయి. ముఖ్యంగా యువతి యువకులు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలపై తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఓటర్లలో గాలిదూమారం లేపుతుంది. నియోజకవర్గంలో విద్యావంతులు ఉద్యోగస్తులు నిరుద్యోగులు ముఖ్యంగా మహిళ సంఘాలు, మైనార్టీలు పలు వర్గాల ప్రజలు ఈటల రాజేందర్, పాడి కౌశిక్‌రెడ్డిల మధ్య ఉన్న రాజకీయ వ్యక్తుత్వాలను విశ్లేషిస్తున్నారు. ఈ మూడు పార్టీల నేతలు సభలకు, సమావేశాలకు అన్ని వర్గాల ప్రజలు బాహటంగా వెళ్తున్నారు. మొన్న ప్రచారానికి వెళ్లింది వారే. నిన్న ప్రచారానికి వెళ్లింది వారే. ఈరోజు ప్రచారానికి వెళ్తుంది వారే. నియోజకవర్గ ఓటర్లు మనస్సున్న మహారాజులు, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్‌ను, బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని, కాంగ్రెస్ అభ్యర్థి ఒడితల ప్రణవ్‌ను ఎవ్వరిని తక్కువగా చూడకుండా ఆశల పల్లకిలో హుజురాబాద్ ఓటర్లు ఊరేగిస్తున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి పాతిక సర్వే సంస్థలు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సర్వేలు జరిపినప్పటికి హుజురాబాద్ ఓటర్ల నాడి ఎవ్వరికి చిక్కలేదు. అంటే దటిజ్ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు అని చెప్పుకోవాలి. ఇంకో 15రోజులు గడిస్తే కానీ, పల్లకిలో కూర్చునేది ఏవరో.. పల్లికి దిగి వెళ్లిపోయేవారేవరు.. ఓటర్లే నిర్ణయించుకుంటూరు.




# ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే చట్టపర చర్యలు తప్పవు

## - బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తిపై కేసు నమోదు
## - తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** 2023 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలు కచ్చితంగా పాటించాలని, ఎన్నికలు విజయవంతం



అవటానికి మండల ప్రజలు సహకరించాలని తిమ్మాపూర్ సీఐ ఇంద్రసేనారెడ్డి కోరారు. చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో దర్గా వద్ద గురువారం రోజున గ్రామస్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఎవరు అతిక్రమించినా, నియమావళికి విరుద్దంగా ప్రవర్తించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఎస్సై బి రాజేష్ మాట్లాడుతూ బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన కేసులో సుందరగిరి గ్రామానికి చెందిన కాశవేని సమ్మయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి తహశీల్దార్ ముందు హాజరు పరిచినామన్నారు. నవంబరర్ 30న జరిగే ఎన్నికల నేపథ్యంలో నిబంధనల విషయంలో నిర్లక్ష్యం వహించి కేసుల పాలు కావద్దని, ఇబ్బందులు పడవద్దని కోరారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా, ప్రధాన రహదారుల్లో వాహనాల తనిఖీ కూడా ముమ్మరం చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహనాల తనిఖీలో భాగంగా డబ్బుతో గానీ, మద్యంతో గానీ పట్టుబడిన వారిమీద కేసులు తప్పవని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై బండి రాజేష్ కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి భీమా డబ్బులు అందజేత

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురు మామిడి మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన శేరి రాజిరెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో



భీమా సొమ్ము రూ: 20వేల రూపాయల నగదును బుధవారం రోజున అందజేసినట్లు నవాబుపేట గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంతాల మహిపాల్‌రెడ్డి, సంఘ సభ్యులు తెలిపారు. వీరు మాట్లాడుతూ రెడ్డి సంఘ సభ్యులు భీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంఘ కార్యదర్శి కాంతాల అజేందర్‌రెడ్డి, కోశాధికారి గుర్రాల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు మంకు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కూతరు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయం పై దాడి కేసులో ॥ మందికి జైలు శిక్ష

## - యేడాది శిక్షతో పాటు రూ.వేయ్యి జరిమాన
## - తీర్పు వెలువరించిన సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్

**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రభుత్వ కార్యాలయం పై దాడి చేసిన కేసులో 11 మందికి యేడాది సాధారణ జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ. వేయ్యి జరిమానను సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గురువారం తీర్పును వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. 2017 మార్చి 19 మధ్యహ్నం కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో నిమ్మపల్లి గ్రామానికి చెందిన ఉప్పర కులస్తులు జవ్వాజి విమల అప్పటి అంగన్‌వాడీ టీచర్‌తో పాటు మరి చంద్రకళ చౌకధర దుకాణం డీలర్,మ్యాదరి దేవయ్య, బండ రాజయ్య, బండసత్తయ్య, పూజం రాజయ్య, గంగాధర్,పూజం లింగయ్య, రెడ్డిమల్ల లచ్చయ్య, మ్యాదరి మధు, జవ్వాజి గంగాధర్‌లు తహసీల్దార్ కార్యాలయంలోకి దౌర్జన్యంగా చొరబడి సిబ్బందిని బయటకు వెళ్లగొట్టి కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, భయానక వాతావరణం సృష్టించారని, అప్పటి తహసీల్దార్ నాగరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై మాలకొండ రాయుడు కేసు నమోదు చేసి, దర్యాప్తు పూర్తి చేసి చార్జీ సీటు దాఖలు చేశారు. సీఎంఎస్ ఎస్సై ఎల్.శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా కేసులో పూర్వాపరాలను పరిశీలించిన మేజిస్ట్రేట్ 11 మంది నిందితుల పైనా నేరం రుజువైనందన సిరిసిల్ల మేజిస్ట్రేట్ ఒక్కొక్కరికి యేడాది పాటు జైలు శిక్షతో పాటు రూ.వేయ్యి జరిమాన విధించారు. అధికారుల విధులకు అటంకపరిచిన,దాడులు చేసి, ప్రభుత్వ కార్యాలయాల పై దాడులు చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై డి. అంజనేయులు పేర్కొన్నారు.

# ఈటలకు హుజూరాబాద్, గజ్వేల్ రెండు కండ్లు

**- హుజూరాబాద్‌పై మాకు మమకారం - గజ్వేల్‌పై ప్రతికారం - ఈటల రాజేందర్ సతీమణి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు మాకు రాజకీయ బిక్షపెట్టిన దేవుళ్లు.. హుజూరాబాద్ మీద మాకు ఎప్పుడు మమకారమే ఉంటుంది. మమ్ములను బిఆర్ఎస్ నుండి గెంటివేసిన, సిఎం కేసిఆర్‌పై మాకు ప్రతికారం వల్ల రెండు వైపులా పోటీ చేస్తున్నాం. హుజూరాబాద్, గజ్వేల్ మాకు రెండు కండ్లు లాంటివి. ఆధారించండి. మీ బిడ్డ ఈటల రాజేందర్‌ను మరోసారి ఆశీర్వదించండి అంటూ బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున ఇల్లందకుంట మండలంలోని వంతడుపుల, బూజునూరు, రాచపల్లి, మల్లన్న పల్లి, గడ్డివానిపల్లిలో సుడిగాలిలా పర్యటించారు. ఎమ్మెల్యే సతీమని జమునకు గ్రామాలలో అడుగడుగున స్వాగతం పలికారు. ఆమె తలపై బతుకమ్మను పెట్టి ఎల్లమ్మతల్లి బోనం పెట్టి ఊరేగింపు చేసారు. ఆ గ్రామాల ప్రజల ఆధారణకు ఫిదా అయిన జమున వంతడుపులలో మాట్లాడుతూ మా ఈటల కుటుంబం హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలకు జన్మజన్మలకు రుణపడి ఉందని, మీరు లేకపోతే మాకు రాజకీయ జీవితమే లేదన్న విషయాన్ని ఆమె గుర్తు చేసారు. బిజెపి రాష్ట్ర అధిష్టానం మీ బిడ్డ ఈటల రాజేందర్‌కు అప్పగించిన గురుతరమైన బాధ్యతల గల పనులను రాష్ట్ర నలుమూలాల తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ఆ కుటుంబ దోపిడిపై ప్రజలకు విన్నవిస్తున్నాడని ఆమె అన్నారు. ఇక్కడ ప్రచారంలో ఆయన లేడు.. ఆయన రాలేదు అన్న అపోహాలు, ఆలోచనలు వద్దని, ఆయన సతీమణిగా నేను, ఆయన బిజెపి అనుచర గణం హుజూరాబాద్ ప్రజల నీడలోనే ఉన్నామని ఆయన అన్నారు. ఇక్కడ హుజూరాబాద్‌లో అక్కడ గజ్వేల్‌లో కేసిఆర్‌ను ఓడించడమే తమ లక్ష్యమని జమున స్పష్టం చేసారు. గ్రామాలలో 2021 తెలంగాణ ఉద్యమం నుండి ఇప్పటి వరకు మీరు చూపుతున్న ఆధారణ మేము వెలకట్టలేనిదని, మీ వాకిలి నీడలను వదిలిపోమని జమున స్పష్టం చేసారు. 20ఏళ్లలో ఈటల రాజేందర్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి మీ కళ్ల ముందు కనపడుతుందని ఇక వీరే అపోహాలు వద్దన్నారు. ఎందరు వచ్చిన.. ఓట్ల కోసం, సీట్ల కోసం పూటకో మాట మాట్లాడిన ఎవరిని నమ్మకండి.. మిమ్ములను నమ్ముకున్న బిడ్డను మరోమారు ఆశీర్వదించండి అంటూ ఈటల జమున గడపగడప తిరుగుతూ, కుంకుమ తిలకం దిద్దుతూ ప్రజలకు అభివాదం చేసారు. హుజూరాబాద్ నియోజకవర్గం ప్రచారం పూర్తయిన తర్వాతనే గజ్వేల్‌లో కాలుమోపు తామని, కేసిఆర్ పీఠాన్ని కూలతోస్తామని జమున ప్రతిజ్ఞ చేసారు. ఆమె వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, జిల్లా బిజెపి నేత ఆకుల రాజేందర్, వైస్ ఎంపిపి సుగుణ, బిజెపి అధికార ప్రతినిధి కంకణాల రమలతో పాటు వందలాది మంది పాల్గొన్నారు.

## నేను మీ బిడ్డను గెలిపించండి.. అభివృద్ధి చేస్తా..

**దేశంలోనే రైతు రుణమాఫీ చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్.. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి**



వీణవంక, ప్రభాత వార్త: ఈ నెలలో జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో ఏడు సార్లు ఈటల కు అవకాశం ఇచ్చారు, నేను మీ బిడ్డగా నన్ను ఒక్కసారి గా గెలిపించండి అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బేతిగల్, కనపర్తి, నర్సింగాపూర్, వల్భాపూర్ గ్రామాల్లో ఆయన సతీమణి శాలినితో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలోకి రాగానే 24 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతులకు పెట్టుబడి సహాయం పేదింటి ఆడబిడ్డ వివాహాలకు కళ్యాణ లక్ష్మి, రైతులకు భీమా లాంటి పథకాలను అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు, రైతుల కూలీలకు, మహిళలకు సౌభాగ్య లక్ష్మీతో పింఛన్, గతంలోని పింఛన్ల పెంపు, గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు లాంటి పథకాలను కొత్త మేనిఫెస్టోలో చేర్చిందని, అధికారంలోకి రాగానే అమలు చేస్తోందన్నారు. పై గ్రామాల్లో మిలిగిన అభివృద్ధి పనులకు తిరిగి అధికారంలోకి రాగానే పూర్తి చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో నా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమలో మాజీ రాష్ట్ర టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ బాల కిషన్ రావు, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, సర్పంచులు సారయ్య, రమేష్, గంగాడి సౌజన్య తిరుపతి రెడ్డి, ఎంపిటిసి పద్మ లత రమేష్ తో పాటు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**-ఏఐసిసి కార్యదర్శి క్రిస్టీఫెర్ తిలక్**

కమలాపూర్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం అని ఏఐసిసి కార్యదర్శి క్రిస్టీఫెర్ తిలక్ పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రణవ్ కమలాపూర్ మండల కేంద్రంలోని లక్ష్మి గణపతి ఫంక్షన్ హాల్ లో గ్రామస్థాయి, బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏఐసిసి కార్యదర్శి క్రిస్టీఫెర్ తిలక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర అధ్యక్షులు అయినా, జిల్లా అధ్యక్షులు అయినా ఏ పదవులలో ఉన్న ఖచ్చితంగా కార్యకర్తలాగా పని చేయాల్సిందేనని వారు అన్నారు. కమలాపూర్ మండల అధ్యక్షునితో పాటు ప్రతి ఒక్కరు గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను తీసుకువెళ్ళాలని కేవలం ఎన్నికలు 28 రోజులు మాత్రమే ఉందని కమలాపూర్ మండలంలో 20వేలకు పైగా ఉన్న గడపలకు మూడుసార్లు వెళ్ళి కలవాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రానున్న ఎలక్షన్ కు 28 రోజులు ఉన్నందున గ్రామస్థాయి, బూత్ స్థాయి కమిటీలు ఎలా ముందుకు పోవాలో దిశా నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ, ఎన్ఎస్‌యుఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నాగం మధు యాదవ్, పత్తి కృష్ణారెడ్డి, ఓబిసి రాష్ట్ర నాయకులు తౌటం రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలసాని రమేష్‌లతో పాటు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు. కమలాపూర్ మండ లంలోని పలు గ్రామాల నుండి వివిధ పార్టీల నాయకులు గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు అధిక సంఖ్యలో బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కమలాపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చరణ్ పటేల్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, లక్షల రూపాయలు పెట్టిన కోచింగ్ సెంటర్లకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా అన్ని మండలాల్లో స్టడీ సెంటర్లు ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## ఇల్లందకుంట మైనార్టీ సెల్ అధ్యక్షునిగా అజ్గర్ పాషా

ఇల్లందకుంట, ప్రభాతవార్తః





ఇల్లందకుంట మండల మైనారిటీ సెల్ అధ్యక్షునిగా సిరిసేడు గ్రామానికి చెందిన ఎండి అజ్గర్ పాషా నియామకం కాబడ్డారు. ఈ సందర్భంగా అజ్గర్ పాషా మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించడమే కాకుండా మైనారిటీల అభ్రుద్ధికి కృషి చేస్తానని అన్నారు. అలాగే తన నియామకానికి సహకరించిన మైనారిటీ సెల్ రాష్ట్ర ఇన్‌చార్జ్ ఫారణ అజ్మి, మాజి ఎంపి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజొద్దిన్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్, హుజూరాబాద్ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు సలీం పాషా, ఇల్లందకుంట మండల అధ్యక్షులు ఇంగిలె రామారావు, వంగ రామకృష్ణ, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిసిఐ పత్తి, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**- జిల్లా మార్కెటింగ్ అధికారిని పద్మావతి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



రైతులు పండించిన పత్తి, వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయానికి తీసుకువచ్చే రైతులు పత్తి, వరి ధాన్యాన్ని ఎండబెట్టి నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా మార్కెటింగ్ అధికారిని పద్మావతి అన్నారు. గురువారం జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డ్ లో సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని పాత గ్రేన్ మార్కెట్ యార్డ్‌లో జమ్మికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా మార్కెటింగ్ అధికారిని పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిసిఐ కి పత్తి విక్రయించే రైతులు 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండే విధంగా ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో జమ్మికుంటలో ఆరు మిల్లులను కలుపుకుని 11 మిల్లులను సిసిఐ నోటిఫై చేసినట్లు ఆమె తెలిపారు. బహిరంగ మార్కెట్ లో ధరలు తగ్గినప్పుడు ప్రభుత్వ రంగ సంస్థలు సిసిఐ మార్క్ఫెడ్ సంస్థలు ప్రభుత్వ మద్ధతు ధరకు కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఆధార్ కార్డును బ్యాంక్ ఆకౌంట్ కు అనుసంధానం చేసుకోవాలని, చేయని యెడల రైతుల అకౌంట్ లో డబ్బులు జమ కావని తెలిపారు. రైతులు తప్పకుండా ఆధార్ కార్డును బ్యాంక్ అకౌంట్ తో అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసిఐ ఇంచార్జీ చంద్రశేఖర్, మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్, జమ్మికుంట పిఏసిఎస్ సీఈవో రవి, మార్కెట్ సిబ్బంది, సిసిఐ సెంటర్ ఇంచార్జీ, పిఏసిఎస్ సిబ్బంది, ఖరీదు వ్యాపారస్థులు ముక్క నారాయణ, నగునూరి రవి, ఆడ్తి వ్యాపారస్థులు, గుమాస్తాలు, కార్మికులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండంను ఆరు నెలల్లో స్మార్ట్ సిటీగా సాధిస్తా... లేకుంటే రాజీనామా చేస్తా !

**- బాండ్ పేపర్‌పై వ్రాత పూర్వక హామీ**
**- బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గం బిజెపి అభ్యర్థి అయిన తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆరు నెలల కాలంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌ను స్మార్ట్ సిటీగా సాధిస్తానని, లేకపోతే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి తెలిపారు. గురువారం నాడు ఆమె గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో అనేక సమస్యలున్నాయని, కనీసం తాగడానికి తాగునీరు కూడా లేదని ఆమె అన్నారు. ఈ ప్రాంతంలోని ఆడబిడ్డగా తనకు ఒకసారి ఓటు వేసి ఆశీర్వదిస్తే తాను ఈ ప్రాంతంలోని సమస్యలన్ని పరిష్కారం చేస్తానని తెలిపారు. రామగుండంలో తొలి సారి మహిళా అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉంటున్న తనను ఆశీర్వదించి, అవకాశం కల్పించాలని ఆమె రామగుండం ప్రజలను కోరారు. ఇంకా ఈ విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు గాండ్ల ధర్మపురి, సుల్వ లక్ష్మి నర్సయ్య, కొండపర్తి సంజీవ్, మాతంగి రేణుక, జనార్ధన్ తదితరులున్నారు.



## తెలంగాణలో 80 సీట్లతో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు

**- రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ సారి ఘన విజయం సాధించి, ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రి అవుతారని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. రామగుండంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 50వేల మెజారిటీతో విజయం సాధిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం గోదావరిఖనిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత సిఎంగా ప్రజా ఆమోదం పొంది ఉన్నారని, కెసిఆర్‌కు పోటీగా మరో రాజకీయ పార్టీ గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అనేది ఖల్లా అని దామోదర్ అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ 80 అసెంబ్లీ సీట్లు సాధించి కెసిఆర్ నాయకత్వంలో ముచ్చటగా మూడవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తారని కోలేటి దామోదర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరని వారు అంతా వాస్తవానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ రోజుకోమాట, పూటకోమాట, ఒక్కొక్క నాయకుడు ఒక విధంగా ఎవరికి నచ్చిన రీతిలో వారు మాట్లాడితే ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కారు ఎనభై స్పీడుతో ఉందని, మరో వారం రోజులలో మరింత స్పీడ్ పెరిగే అవకాశాలున్నాయని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, సీనియర్ నాయకులు నడిపల్లి మురళీధర్ రావు, తానిపర్తి గోపాల్ రావు, మూల విజయారెడ్డి తదితరులున్నారు.



## రామగుండంలో 9న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నామినేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 9వ తేదీన గురువారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నామినేషన్ వేస్తారని రామగుండం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు వారు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా ఉంటుందని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. అవినీతి ఆరోపణలతో నిండిపోయిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు చరమ గీతం పాడేందుకు ప్రజలు, యువకులు, ముఖ్యంగా నిరుద్యోగులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు బొమ్మక రాజేష్, అనుమ సత్యనారాయణ, సతీష్ తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌కు ఓటు వేయండి

రుద్రంగి ప్రభాతవార్త :

బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం కోరారు. గురువారం రుద్రంగి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం పలు సంఘాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమైవుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, నాయకులు చెప్యాల గణేష్, కమలాకర్, బాబా, నర్సయ్య, రమేష్, సింగారపు గంగారెడ్డి, సింగారపు గంగాధర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## యువత, రైతులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు

**- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్**

రుద్రంగి ప్రభాతవార్త :



యువత, రైతులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు. గడపగడపకు ప్రచారంలో భాగంగా గురువారం రుద్రంగి మండల కేంద్రంలోని 11, 12వ వార్డుల్లో ఆది శ్రీనివాస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంగిలో 30 ఎండ్ల కింద ప్రభుత్వ ఆసుపత్రికి భూమిపూజ చేశారని కాని ఇప్పటికి అమలుకు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో నాగారం చెరువు నిర్మాణం పూర్తి అయితే 10 సంవత్సరాలుగా అధికారంలో ఉన్న ప్రభుత్వం దానిపై కల్వర్టు నిర్మించే అంత లేదన్నారు. దయచేసి ఒకసారి ఆలోచించి మీ ఊరు బిడ్డగా ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఒకే దఫా రైతుకు పంట రూణమాఫీ, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తా మన్నారు. సర్పంచ్ తర్రె ప్రభలతమనోహర్, డీసీసీ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పల్లి గంగాధర్ మాడిశెట్టి అభిలాష్, ఇప్ప మహేష్, గంధం మనోజ్, ఎర్రం అరవింద్, పరంధంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగిలో గ్రామ సభ

రుద్రంగి ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో గురువారం కార్యదర్శి రాందాస్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ సిబ్బంది గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధిహామీ ద్వారా గ్రామంలో చాలా అభివృద్ధి జరిగిందన్నారు. 2024,25 సంవత్సరంలో గ్రామంలో జరిగే ఉపాదిహామి పనుల ప్రణాళికలపై చర్చించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఉపాధిహామి జాబ్ కార్డు కలిగి ఉండాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 100 రోజుల పని దినాలు కల్పిస్తామన్నారు. జాబ్ కార్డు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాదిహామి సిబ్బంది, ఎఎన్ఎంలు, అంగాన్‌వాడీ ఉపాధ్యాయులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## ఎల్ఐసి ఏజంట్లను కలిసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం లయన్స్ క్లబ్ భవనంలో గురువారం ఎల్ఐసి ఏజంట్ల సమావేశానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజంట్లు ముందుగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం ఎల్ఐసి ఏజంట్ల సంఘ భవన నిర్మాణానికి తనవంతు సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజక వర్గ ఎమ్మెల్యేగా తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సంఘం అధ్యక్షుడు గుడికందుల రవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కటకం సతీష్, కోశాధికారి అంబాల బాబు, గౌరవ అధ్యక్షులు అచ్చ వేణు, డివిజన్ నాయకులు జనగామ సదయ్య, జెవి రమణా రావు, చింతల శ్రీనివ్, నాయకులు కొంకటి కనకరాజు, పోలే రాజు, టిఆర్.రఘు, బుచ్చి రాజం, భాస్కర కుమారస్వామి, ఆకుల సంజీవ్, మోతె ప్రశాంత్, నిజాం, గాజుల మొగిలి, శ్రీనివాస్, టిఎ.శర్మ, వికాసాధికారి డి.లక్ష్మారెడ్డితోపాటు తదితరులున్నారు.

## 5న గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు రామగుండం నియోజక వర్గంలోని గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కుల పెద్దలు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో గౌడ కుల పెద్దలు ముంజ మల్లా గౌడ్, వంగ శ్రీనివాస్, గంగ శ్రీనివాస్, కోట రవి, తోడేటి శంకర్ గౌడ్, గద్దం శ్యాం తదితరులు వలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజక వర్గ పరిధిలోని గౌడ కుల బాంధవులు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

## సొంతగూటికి చేరిన మాజీ సర్పంచ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్‌లో చేరిన బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్, అంతర్గాం ఆర్ఎంపి డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నేరెళ్ల కనకయ్య తిరిగి కాంగ్రెస్‌లోకి చేరారు. ఈ మేరకు రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో గురువారం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ క్యాక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు తదితరులున్నారు.



# కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**-గడపగడపకు బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం**
**-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా**

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేటీఆర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా కోరారు. గురువారం సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్‌ను గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిరిసిల్లను అన్ని విధాలుగా, అన్ని రంగాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసిన కేటీఆర్‌ను ఈ ఎన్నికల్లో కూడా గెలిపించాలన్నారు. మరింత సిరిసిల్ల అభివృద్ధి చెందాలంటే తిరిగి కేటీఆర్‌ను గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే అన్ని వర్గాల అభివృద్ధి చెందాయన్నారు. తెలంగాణలో ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఎన్నికల సమయంలో వచ్చే వారిని నమ్మవద్దని, ప్రజల మధ్యలో ఉన్న కేటీఆర్‌ను మాత్రమే గెలిపించాలన్నారు. ఆమె వెంట పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు గడ్డం నర్సయ్య, నాయకులు మనోజ్, మెరుగశేఖర్, శివసాయి బాబా, కృష్ణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నాగండ్ల నరేష్

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి గ్రామానికి చెందిన నాగండ్ల నరేష్ ను, మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మ్యామల్ల అశోక్ ను మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. నూతనంగా ఎన్నికైన నరేష్, అశోక్ లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. మా నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలుగూరి సదయ్య, జమ్మికుంట మండల, కార్యకర్త సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి.. నామినేషన్ల పర్వం ప్రారంభం

**అభ్యర్థులకు రిటర్నింగ్ అధికారి సూచనలు**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర శాసనసభకు ఈనెల 30న జరిగే ఎన్నికలకు అభ్యర్థులు నామినేషన్ శుక్రవారం 3వ తేది నుండి ప్రారంభమ వుతున్నట్లు హుజురాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు గురువారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. శాసనసభకు పోటిచేసే అభ్యర్థి నామినేషన్ వేసేందుకు ఫారం 28 ఉచితంగా సంబంధిత రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హుజురాబాద్‌లో ఇవ్వడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి రాజు తెలిపారు. ఒక అభ్యర్థి నాలుగు నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చునని, దానికి తోడు రెండు ఫోటోలు, ఒకటి నామినేషన్ పేపర్‌పై ఒక ఫోటో, ఫారం 26 అఫిడవిట్‌పై ఒక ఫోటో అంటించాలని సూచించారు. ఎన్నికలలో పోటి చేసే అభ్యర్థి మొత్తం 10వేల రూపాయలు, షెడ్యూల్ కులం, షెడ్యూల్డ్ తెగులకు చెందిన వారు 5000వేల రూపాయలు, షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగులు వారు తప్పనిసరిగా కుల ధృవీకరణ సమర్పించాలని రిటర్నింగ్ అధికారి పొందారు. గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్, అదే నియోజకవర్గంలోని ఓటర్‌గా నమోదైన ఒక్కరే ప్రతిపాదించవచ్చును. (28లోని పార్ట్ -1).పోటీ చేసేందుకు నామినేషన్లు వేసే ఇతరులు అనగా రిజిస్ట్రర్డ్ రాజకీయ పార్టీల వారు, స్వతంత్ర్య అభ్యర్థుల నామినేషన్లను అదే నియోజకవర్గంలోని (10మంది ఓటర్లు) ప్రతిపాదించవల్సి ఉంటుంది. ( 28లోని పార్ట్ 11).ఇతరులు అనగా, రిజిస్ట్రర్, గుర్తింపు పొందని స్వతంత్ర్య నామినేషన్ పత్రంలోని, (ఫారం 2బి పార్ట్ 111లోని (సి) కాలం ఎదురుగా కేటియించవల్సిన గుర్తులను (ఈసి) పంపిన ఫ్రీ సింబల్స్ నుండి) మూడింటిని ప్రాధాన్యాత క్రమంలో వ్రాయవల్సి ఉంటుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి పోటీ చేసే నియోజకవర్గం ఓటర్ కానట్లయితే, అతడు ఓటర్‌గా నమోదైన నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుండి ఓటర్ జాబితా సర్టిఫైడ్ ప్రతిని తీసుకువచ్చి నామినేషన్ వెంట సమర్పించాలని కోరారు. ప్రతిపాదించే వారు నిరక్షరాస్యులు అయి, నామినేషన్ పేపర్‌లో వేలిముద్ర వేసినట్లయితే తిరిగి రిటర్నింగ్ అధికారి ముందు మరల వేలిముద్ర వేయవల్సి ఉంటుందని రిటర్నింగ్ అధికారి ఎస్ రాజు విలేకరులకు వెల్లడించారు.

## చలో కరీంనగర్ ప్రజాగర్జన సభను విజయవంతం చేయండి

**-అంబేద్కర్ సంఘం**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ నెల 4న జరిగే ఉమ్మడి జిల్లా ప్రజాగర్జన సభను విజయవంత చేయాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాచపల్లి సాగర్ విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజాగర్జన సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ సంపదను దోచుకుంటూ బడుగు జీవలపై జీవన భారం మోపుతున్నదని ఆయన ఆరోపించారు. 33శాతం మహిళ రిజర్వేషన్ ప్రకటించిన నరేంద్ర మోది, కులాల వారిగా వాళ్ల వాటాలను తేల్చాలని సాగర్ డిమాండ్ చేసారు. దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, బిజెపి ప్రభుత్వం అనగారిన ప్రజలను మరింత అనగదొక్కుతుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి వేణు, జిల్లా కార్యదర్శి సతీస్, నాయకులు అరుణ్, రాజేందర్, తరుణ్‌కుమార్, వంశీ, రజనీకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## గడగడపకు కాంగ్రెస్ ప్రచారం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని లింగాపూర్, బతికపల్లి గ్రామాలలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అధ్వర్యంలో గడగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటారి చంద్రశేఖర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఈరెల్లి శంకర్, తాటిపర్తి శోభరాణి, ఇస్లావత్ రవి నాయక్, ఎంపిటిసీ సభ్యులు, నాయకులు ఒరుగల శ్రీనివాస్, సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, నాయకులు పూసాల తిరుపతి, సింగసాని స్వామి, బండారి శ్రీనివాస్, గోగూరి సతీష్ రెడ్డి, పురుషోత్తం, అనీల్ గౌడ్, అమిరిశెట్టి మల్లారెడ్డి, తోట మల్లేశం, నీరటి రాజేంధర్, కుంచె రాజేంధర్, బొడ్డు రమేష్, కట్ల సత్తయ్య, వడ్లూరి ప్రవీణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## .మాజీ ఎమ్మెల్యే సోమారపునకు వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలకు సంబంధించి జీవో నెంబర్ 22 లేదా, కోల్ ఇండియా వేతనాలు అమలు చేస్తామని తమ పార్టీ మేనిఫెస్టోలో పెట్టాలని రామగుండం ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారికి ఇస్తున్న వినతి పత్రాల్లో భాగంగా బుధవారం రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కోల్ ఇండియా వేతనాలు అమలయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆర్జీ 2 డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు అయిలవేన భూమయ్య, చల్లూరి లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి వడ్లూరి రామన్న, వేల్పుల రవి, తదితరులున్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చర్యలు

**ఎల్లారెడ్డిపేట సిఐ కె శశిధర్‌రెడ్డి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియా ప్లాట్ ఫార్మ్ అయిన వాట్సప్, ఫేస్‌బుక్ మొదలైన వాటిలో ఇతరుల మతం, పార్టీల వ్యక్తిగత విషయాల గురించి ఎదుటి వారి మనోభా వాలు కించపరిచే విధంగా అసభ్యకరమైన పోస్టులు పెట్టడం నేరంగా పరిగణించబ డుతుందని ఎల్లారెడ్డిపేట సీఐ కె. శశిధర్‌రెడ్డి హెచ్చరిం చారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రూప్ మరియు పేజ్‌లను పోలీస్ వారు మానిటర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి అలాంటి మెసేజ్‌లను పోస్టు చేయడం కాని, ఫార్వర్డ్ చేయడం కాని చేయరాదన్నారు. అలాంటి పోస్ట్‌లను చేసిన పక్షంలో గ్రూప్ అడ్మిన్ వెంటనే పోస్ట్‌ను డిలీట్ చేసి, ఆ వ్యక్తిని గ్రూప్ నుండి రిమూవ్ చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్సై మహేష్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన తెలంగాణ ఉద్యమకారులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్‌తోపాటు అతని అనుచర వర్గం సభ్యులందరూ పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరమణా రావు ఆధ్వర్యంలో ఏఐసిసి పరిశీలకులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సుదీప్ చాకోటే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా విజయరమణా రావు మాట్లాడుతూ తెలంగాణ కోసం ఐలయ్య, అతని అనుచరులందరూ స్వరాష్ట్రం కోసం పోరాటం చేశారని, పెద్దపల్లి నియోజక వర్గంలో తెలంగాణ వాదాన్ని ఐలయ్య, తోటి సభ్యులందరూ వినిపించారని, కాంగ్రెస్‌లో చేరిన ఉద్యమకారులకు స్వాగతం తెలుపుతూ తెలంగాణ కోసం కొట్లాడిన వారికి ఎలాంటి పదవులు, గౌరవం ఇవ్వకుండా ఉద్యమకారులను చిన్న చూపు చూసిన కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉద్యమకారులు అందరూ కలిసి గద్దెదించాలని అన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులున్నారు.

# దళితుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి

**– బిఆర్ఎస్ అభ్యర్థి లక్ష్మి నరసింహా రావు**

*చందుర్తి, ప్రభాతవార్త.*

దళితుల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని బిఆర్ఎస్ వేములవాడ నియోజక వర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. గురువారం చందుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి దళితుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చల్మెడ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా తెలంగాణలో దళితులకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తున్న పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. దళితులు ఆత్మ గౌరవంతో బతకాలనే ఉద్దేశ్యంతో సిఎం కెసిఆర్ నాయకత్వంలో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతోపాటు దాని ఆవరణలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దళిత సమాజం అభ్యున్నతి కోసం దళిత బంధు, దళిత విద్యార్థుల విదేశీ విద్య కోసం రూ.25లక్షల సాయం అందిస్తున్నట్లు



తెలిపారు. బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నాణ్యమైన చదువుల కోసం రాష్ట్రంలో 1000 గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి, సకల సౌకర్యాలతో కూడిన విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. స్థానిక దళిత సోదరులు కోరిన మేరకు మడల కేంద్రలో దళిత భవన్ ఏర్పాటుతోపాటు నియోజక వర్గ వ్యాప్తంగాఅసంపూర్తిగా ఉన్న సంఘ భవన నిర్మాణాలు పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మిగిలి ఉన్న జీవితం మొత్తం ప్రజా సేవ చేయాలనే సంకల్పంతోనే ముందుకు వస్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి, ఆశీర్వదిస్తే దళితుల అభ్యున్నతికి పాటుపడుతానని హామీ ఇచ్చారు. అనంతరం నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ సంపూర్ణ మద్ధతు చల్మెడకే ఉంటుందని సుమారు 500 మంది దళిత సంఘం సభ్యులు చల్మెడ సమక్షంలో ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం డివిజన్ అధ్యక్షుడు దమ్ము ఆనంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దప్పుల అశోక్, కో ఆప్షన్ సభ్యులు బతు_ల కమలాకర్, పార్టీ మండల అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, వైస్ ఎంపిపి అబ్రహ్మం, సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నాల శ్రీనివాస రావు, మాజీ సర్పంచ్ సంటి బాబు రావు, ఎఎంసి డైరెక్టర్ కొమ్ము రమేష్, ఫ్యాక్స్ డైరెక్టర్ గుడిసె రమేష్, నగరం శంకర్, బేడబుడుగ జంగాల మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రసాద్ తదితరులున్నారు.

---

# న్యాయవాదులంటే ఎనలేని గౌరవం ఉంది

**– బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

*వేములవాడ, ప్రభాతవార్త.*



తన తండ్రి స్వయానా న్యాయవాది కావడంతోపాటు న్యాయ శాఖ మంత్రిగా సేవలు అందించడంతో న్యాయవాద కుటుంబం నుంచి వచ్చిన తనకు న్యాయవాదులంటే ఎనలేని గౌరవం ఉందని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహా రావు అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ నియోజ వర్గ ఇన్‌ఛార్జి బోయినపల్లి వినోద్ కుమార్‌తో కలిసి గురువారం వేములవాడ పట్టణంలోని బార్ అసోసియేషన్ వద్ద అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన న్యాయవాద వృత్తి వల్లనే తమ కుటుంబం ఈనాడు ఇంతటి స్థాయికి ఎదిగిందని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే, న్యాయవాదుల కష్టాలు తెలిసిన వాడిగా రాబోయే రోజుల్లో వేములవాడ కోర్టులో పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, కార్యదర్శి నక్క దివాకర్, ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రేగుల దేవేందర్, పురుషోత్తం, చెర్ల ఆనంద్ కుమార్, నర్సింగ రావు, అనిల్ కుమార్, సుధాకర్ రెడ్డి, సుజీవన్, కిషోర్ రావు, బొడ్డు ప్రశాంత్, రజనీకాంత్, నాగుల సంపత్ గౌడ్, మహిళా న్యాయవాది అన్నపూర్ణ తదితరులున్నారు.

---

# సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

**– అభ్యంతరకరమైన పోస్టులు పెడితే కఠిన చర్యలు**

**– చందుర్తి సిఐ కిరణ్‌కుమార్**

*చందుర్తి, ప్రభాతవార్త.*



శాసన సభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతర కరమైన, వివాదస్పదమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని చందుర్తి సిఐ అచ్చ కిరణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల గడువు దగ్గర పడుతున్న తరుణంలో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎదుటి వారిని రెచ్చ గొట్టే విధంగా అభ్యంత రకరమైన పోస్టులు పెడుతున్నారని, ప్రత్యర్థి రాజకీయ పార్టీలను లక్ష్యంగా చేసుకొని కొన్ని వర్గాల మనోభావాలను దెబ్బ తీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని, ఫేస్ బుక్, వాట్సప్ తదితర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై ఏ రకమైన అభ్యంతకరమైన పోస్టులు పెట్టినా తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎన్నికల సందర్భంగా తప్పుడు ప్రచారాలను చేయవద్దని, శాంతి భద్రతలు రెచ్చ గొట్టే విధంగా ప్రసంగాలు చేసే వారిపైన కూడా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రశాంతమైన ఎన్నిలకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు.

---

# గ్రామ దేవత పోశమ్మ తల్లికి పూజలు చేసి, ప్రచారాన్ని ప్రారంభించిన బిఆర్ఎస్ నేతలు

**– కెటిఆర్‌కు భారీ మెజారిటీ రావాలనిపూజలు**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తంగళ్ళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామంలో గడప గడపకు ఎన్నికల ప్రచారంలో భాగంగా కెటిఆర్ లక్ష మెజారిటీతో గెలవాలని గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రచారాన్ని బిఆర్ఎస్ నాయకులు ప్రారంభించారు. ఈ మేరకు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీకి అండగా ఉండాలని ప్రచారాన్ని సాగించారు. బిఆర్ఎస్ పార్టీ అమలు చేయబోయే మేనిఫెస్టోని ఇంటింటికి వెళ్లి వివరించారు. కెసిఆర్ మళ్లీ సిఎం అవ్వడం ఖాయమని, మంత్రి కెటిఆర్‌ను లక్ష మెజారిటీతో గెలవడం పక్కా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దుర్గాప్రసాద్, సిరిసిల్ల ఫ్యాక్స్ డైరెక్టర్, బిఆర్ఎస్ సీనియర్ నేత మిర్యాల భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు రాంరెడ్డి, గోట్ల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రంగు దేవేందర్ తదితరులున్నారు.

---

# వేములవాడ వార్త

## ఎల్లారెడ్డిపేటలో ఈ నెల 6న జరిగే యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**– యువ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మంత్రి కెటిఆర్ హాజరు**

**– బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*



తెలంగాణ ఉద్యమకారుడు, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్ బిఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకులతో కలిసి సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యువ ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెటిఆర్ వస్తున్నట్లు పేర్కొన్నారు. ఐదు మండలాల నుంచి పెద్ద ఎత్తున యువకులు కదిలి వచ్చి యువ ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని యువకులను కోరారు. కెటిఆర్ సిరిసిల్ల ఎమ్మెల్యే అయిన తరువాత అభివృద్ధిలో సిరిసిల్ల నియోజక వర్గం రాష్ట్రంలో అగ్రభాగాన దూసుకుపోతుందని అన్నారు. సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కెటిఆర్‌కు యువత అండగా నిలిచి భారీ మెజారిటీ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో యూత్ నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, గడ్డ మీది శ్రీకాంత్ రెడ్డి, మెంగని మనోహర్, సింగారం దేవరాజు, కొత్త సంతోష్ గౌడ్, చీమల ప్రశాంత్ యాదవ్, షేక్ సికిందర్, అఫ్రోజ్, శీలం స్వామి, రవి, సాయి కిరణ్, కాసర్ల పవన్, ఆంటోని, నేరెళ్ల అనిల్, సాయి సూర్య, ఏగుర్ల కనకరాజు, శేఖర్ తదితరులున్నారు.

## సిరిసిల్లలో కాషాయ జెండాను ఎగురవేస్తాం

**– తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన బిజెపి శాసన సభ అభ్యర్థి రాణి రుద్రమ దేవి**

*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి రాణి రుద్రమ దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ కోసం కష్టపడి బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. భాజాపాతోనే సిరిసిల్లలో జరిగే దోపిడీని అరికట్టగలమని అన్నారు. సిరిసిల్లలో మంత్రి కెటిఆర్ దొర గడిని బద్దలు కొట్టి కాషాయం జెండా ఎప్పుడు ఎప్పుడు ఎగురవేద్దామా అన్నట్లుగా కార్యకర్తలు ఆసక్తిగా ఉన్నారని అన్నారు. సిరిసిల్ల బిజెపి కార్యకర్తలను భయబ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని సహజ వనరులను, భూములను, అభివృద్ధి నిధులను దోచుకుంటూ తన వద్దనున్న ఓ పది మంది బినామీలకు అప్పగిస్తున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్‌పార్టీ అవినీతిని ఎండగడుతూ మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ చేసిన అక్రమాలను బిజెపి పార్టీ చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడేపు రవీందర్, రెడ్డబోయిన గోపి, రాగుల రాజిరెడ్డి, సందవేని రాజు యాదవ్, శ్రీధర్‌రావు, గజ బింకార్ సంతోష్, కోల ఆంజనేయులు, రాజు, కిషన్, సిరిసల్ల వంశీ, మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# పెద్దపల్లిలో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**- కాంగ్రెస్ పార్టీ ఇన్ని హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మరు**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి**

ఎలిగేడు, ప్రభాత వార్త:

నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో పెద్దపల్లిలో గులాబీ జెండా గెలుపును ఎవరు ఆపలేరని, కాంగ్రెస్ పార్టీ ఎన్ని గ్యారెంటీలు ఇచ్చిన ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో 1000 మందితో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ళు పాలించిన అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందని, 9 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి దేశంలోనే తెలంగాణ ను అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్ దే అని అన్నారు. మరోసారి కేసీఆర్ ను సిఎం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, రైతుబంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బిసి బంధు, మైనార్టీ బంధులతో పాటు నాలుగు వేల పెన్షన్ అందిస్తూ వృద్ధులకు పెద్ద కొడుకుగా కేసీఆర్ పాలన ఉందన్నారు. దొంగ హామీలతో ఓట్లకు వచ్చే నాయకులను నమ్మి మోసపోతే మీరు మళ్ళీ కష్టాలను కొని తెచ్చుకున్నట్లేనని, అలాంటి వారి మాటలు నమ్మద్దని అన్నారు. కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి పథకాలు అమలు



అవుతున్నాయో లేదో మీరే ఆలోచించి అభివృద్ధి చేసే పార్టీకి మద్దతు తెలుపాలని కోరారు. మీ ఆశీర్వాదంతో పెద్దపల్లిలో మూడోసారి గెలిచి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మీ ఓటును కారు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఉద్యమకారుల ఎదురుదెబ్బ

**- పెద్దపల్లిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేస్తాం**

ఓదెల, ప్రభాత వార్త:



తెలంగాణ ఉద్యమకారుడు పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు అతని అనుచర వర్గం సభ్యులందరూ పెద్దపల్లి విజయ రమణ రావు ఆధ్వర్యంలో ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు సుదీప్ చాకొటే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించామని, రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని తమ నీళ్ళు, నియమకాలు తమకు వస్తాయని ఎన్నడు వెలుతిరిగి చూడకుండా ఉద్యమం ఊపిరిగా బ్రతికితే నేడు తమను ఎవరు గౌరవించడం లేదని సిఎం కేసీఆర్ ఉద్యమకారుల గురించి ఆలోచించకపోవడం చాలా బాధకరమని, వారికి ఉద్యమకారుల విలువెంటో రానున్న ఎన్నికల్లో చూపిస్తామని వారు ఆగ్రహం వ్యక్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు అన్యాయం జరిగిందని అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆహ్వానించిన విజయ రమణ రావు మాట్లాడుతూ.... తెలంగాణ కోసం ఐలయ్య, అతని అనుచరులందరూ స్వరాష్ట్రం కోసం పోరాటం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో తెలంగాణ వాదాన్ని ఐలయ్య, తోటి సభ్యులందరూ వినిపించారు. గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఉద్యమకారులకు స్వాగతం తెలుపుతూ తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడిన వారికి ఎలాంటి పదవులు, గౌరవం ఇవ్వకుండా ఉద్యమకారులకు చిన్న చూపు చూసిన ఈ కేసీఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఉద్యమకారులు అందరూ కలిసి గద్దెదించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఉద్యమకారులకు మేలు జరుగుతుంది, మంచి గుర్తింపు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకుడు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలకేంద్రంలోని కిష్టంపల్లి బాపూజీ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొలిపాక రాజయ్య, సజ్జనపు చొక్కయ్య గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు కాగా తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా నలుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు ముమ్మరం

**- ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.మహిపాల్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర అసెంబ్ల ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నలుగు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దాడులు ముమ్మరం చేసినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.మహిపాల్ రెడ్డి తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అక్టోబర్ 09 నుంచి నవంబర్ 01 వరకు జిల్లా వ్యాప్తంగా 436 కేసులు నమోదు చేయడం జరిగిందని, 137 మంది వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు, 1,167 లీటర్ల గుడుంబా, 1,855 కేజీల బెల్లం, 1,352.28 లీటర్ల మద్యం, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 48,570 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. ఈకేసుల్లో స్వాధీనం చేసుకున్న గుడుంబా, బెల్లం, మద్యం, వాహనాలు, ధ్వంసం చేసిన బెల్లం పానకం విలువ 75,15,676 రూపాయలుంటుందని, మద్యం వినియోగదారులు వారు కొనుగోలు చేసిన మద్యం బాటిల్ యొక్క ఖచ్చితత్వాన్ని తెలుసుకోవడానికి వెరిట్ ఆపి ద్వారా కూఆర్ కోడ్‌ని స్కాన్ చేసుకోని తెలుసుకోవచ్చని తెలిపారు. తెలంగాణ శాసన సభకు జరుగబోయే ఎన్నికల దృష్ట్యా ఎక్సైజ్‌కు సంబంధించిన నేరాల సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1800-452-2523 ద్వారా తెలియజేయాలని, అదేవిధంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌ను 8712658814 ద్వారా, అదేవిధంగా పెద్దపల్లి ఎక్సైజ్ సిఐని 8712658817, రామగుండం సిఐని 8712658818, సుల్తానాబాద్ సిఐని 8712658819, మంథని సిఐని 8712658820, పెద్దపల్లి టాస్క్‌ఫోర్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్‌ను 8712658816 సంప్రదించాలని తెలిపారు.

## రసమయి బాలకిషన్ ను గెలిపించాలని ఇంటింటా ప్రచారం.

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మానకొండూర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్ధి రసమయి బాలకిషన్ గారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మండలంలోని వచ్చునూర్ గ్రామంలో సర్పంచ్ ఉప్పులేటి ఉమారాణి,యంపీటీసీ కనకం కొంరయ్య ,బీఆర్ఎస్ గ్రామ శాఖ అద్యక్షులు అందె సంతోష్ కుమార్ ,కార్యకర్తలు ప్రతి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారెంటీ పథకాలను గురువారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని రాము నగర్, తో పాటు పలువార్డులో ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ కార్డులను అందించారు. కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబు గెలుపు కోసం సహకరించాలనని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా..

**-అభ్యంతరకరమైనా పోస్టులు పెట్టిన వారి పై కఠిన చర్యలు**
**-చందుర్తి సీఐ కిరణ్‌కుమార్**

కోనరావుపేట,ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియాలక్ష అభ్యంతరకరమైనా పోస్టుటు పెట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి సీఐ కిరణ్‌కుమార్ అన్నారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయం సమీపిస్తుండడంతో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎదుటివారిని రెచ్చగొట్టె విధంగా అభ్యంతరకరమైనా, వివాదాస్పదమైనా పోస్టులు పెడుతున్నారని అన్నారు. ప్రత్యర్థి రాజకీయ పక్షాలను లక్ష్యంగా ఎంచుకోని,కొనిన్న వర్గాల మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఫేస్ బుక్,వాట్సాప్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫాముల పై ఏరకమైనా అభ్యంతరకరమైనా పోస్టులు పెట్టినా వెంటనే కేసు నమోదు చేసి, జైలుకు పంపిస్తామని అన్నారు. ఎన్నికల సందర్భంగా తప్పుడు ప్రచారాలు చేయవద్దనీ,శాంతి భద్రతలు రెచ్చగొట్టె విధంగా ప్రసంగాలు చేసే వారి పైనా కూడా చర్యలుతీసుకుంటామని సీఐ కిరణ్‌కుమార్ హెచ్చరించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలంలో తొమ్మిది గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు సింగిల్ విండో సీఈవో కేశవులు తెలిపారు. గురువారం కోనరావుపేట సింగిల్ విండో ఆధ్వర్యంలో తొమ్మిది గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి పంటకు మద్దతు ధర లభించాలంటే కేవలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి,పొందాలన్నారు. అదేవిధంగా కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమితి సభ్యుడిగా తాళ్ళపల్లి సురేందర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన తాళ్ళపల్లి సురేందర్ 2005 సంవత్సరంలో విద్యార్థి దశలో సిపిఐ అనుబంధు సంఘమైన విద్యార్థి సంఘంలో సభ్యునిగా చేరి నిరంతరం విద్యార్థి ఉద్యమంలో తన వంతు కృషితో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పోరాటం చేశారు. ఓదెల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకై చురుకైన ఉద్యమం చేసి పోలీసులు అరెస్టు చేశారు. విద్యార్థి నాయకుడి దశ నుండి యువజన సంఘంలోకి చేరి 2022 లో ఏఐవైఎఫ్ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై 2023లో ఏఐవైఎఫ్ రెండవ రాష్ట్ర మహసభలు హైదరాబాద్‌లో జరగగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా ఏకగ్రీవంగా తాళ్ళపల్లి సురేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఏఐవైఎఫ్ నాయకులకు, పెద్దపల్లి సిపిఐ నాయకులకు, ప్రజా సంఘాలకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుండి అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు ప్రారంభం

## - ఎన్నికల రిటర్నింగ్ అధికారి హనుమనాయక్

మంథని - ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ నేటి నుండి ప్రారంభం అవుతుందని దీనిలోభాగంగా శుక్రవారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుతుందని దీనికి సంబంధించి మంథని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి హనుమనాయక్ తెలిపారు. గురువారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 3నుండి 10వ తేదీవరకు నామినేషన్ల సీ ్వకరణ ఉదయం 11గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు ఉంటుందని అదేవిధంగా 13వ తేదీన నామినేషన్ల పరిశీలన, 15వ తేది ఉపసంహారణ ఉంటుందని ఇదే రోజు అభ్యర్థుల తుదిజాబితా వారికి గుర్తులు కేటాయించటం జరుగుతుందని ఆయన తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు నామినేషన్ పత్రంతో పాటు ఫారం బిలో సమర్పించాలన్నారు. అదేవిధంగా అభ్యర్థికి సంబంధించిన స్టాంప్‌సైజు ఫోటు బ్యాక్‌రౌండ్ తెల్లగా ఉండాలన్నారు. ఫోటో వెనుక అభ్యర్థి సంతకం ఉండాలన్నారు. ఫోటోకు సంబంధించిన ప్రమాణపత్రం లేదా రిటర్నింగ్ అధికారి వద్ద ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ రుసుము రూ.10వేలు ఉంటుందని ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు రూ.5వేలు ఉంటుందని వారు సర్టిఫికేట్ జతపర్చాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు నూతన అఫిడవిట్ ఫారం 26లోని అన్ని గడులను పూరి ంచాల్సి ఉంటుందన్నారు. రాజకీయపార్టీలవారు రిజిస్టర్ చేయబడిన గుర్తింపు పొందిన వారు ఫారం




ఏ, ఫారం బి పైన ఇంకు సంతకంతో కూడిన ఒరిజినల్ ప్రతులను సమర్పించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా సెల్ఫ్ ఫారం ఇవ్వాలని దీనిద్వార బ్యాలెట్‌పేపర్‌పైన అభ్యర్తి తనపేరును ఏవిధంగా ఉండాలో తెలియజేయాలన్నారు. ఇండిపెండెట్లకు 10మంది ప్రతిపాదకులు ఉండాలని వారందరు మంథని నియోజకవర్గానికి సంబంధించిన వారు అయి ఉండాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి 100మీటర్ల వరకు నిషేద ఆజ్ఞలు ఈనెల 15వరకు కొనసాగుతాయని ఏసిపి స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉంటుందన్నారు. రిటరి ్నంగ్ అధికారి కార్యాలయం ప్రాంగణం అంతా సిసి కెమెరాల పర్యవేక్షణలో కొనసాగుతుందని ఈ ఎన్నికల కమాషన్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాల్సి ందేనన్నారు. ఈ సమావేశంలో మంథని తాహసీల్దార్ రాజయ్య, మీడియాసెల్ నోడలాధికారి తూము రవిందర్, ఎన్నికల డిటి సంతోష్‌సింగ్ పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంథని బిజెపి అభ్యర్థిగా సునీల్‌రెడ్డి ఖరారు

మంథని - ప్రభాతవార్త



భారతీయ జనతాపార్టీ మంథని నియోజకవర్గం అభ్యర్థిగా చందుపట్ల సునీల్‌రెడ్డిని బిజెపి అధిష్టానం గురువారం అధికారికంగా ప్రకటిం చింది. గత కొద్ది రోజుల నుండి చ ందుపట్ల సునీల్‌రెడ్డికి టికెట్ వ స్తుందా రాదోనని అనుమానాలు వ ్యక్తం కాగా గురువారం చందుపట్ల సునీల్‌రెడ్డి టికెట్ కేటాయిస్తూ అధికారింగా బిజెపి అధిష్టానం ప్రకటించటంతో మంథని నియోజవకవర్గంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు మంథని పట్టణంలో బిజెపి శ్రేణులు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. సునీల్‌రెడ్డికి బిజెపి టికెట్ కేటాయించటం పట్ల నూతనోత్సా హాంతో ఉన్న బిజెపి శ్రేణులు మంథనిలో బిజెపి జెండా ఎగురవేయటం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుట్రలను నమ్మి మరోసారి మోసపోవద్దు

## - బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు

మంథని - ప్రబాతవార్త

మంథని నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తుందని వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని భవిష్యత్తు తరాల బాగు కోసమే తన తపన ఉంటుందని బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మదు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ఎరుకలగూడెం, పద్మశాలి వీది,, చైతన్యపురికాలని, కూచ్‌రాజ్‌పల్లి, గంగాపురి, లైన్‌గడ్డ ప్రాంతాల్లో మున్సి పల్ చైర్‌పర్స న్ పుట్ట శైలజతో కలసి పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్దాలను నమ్మి ప్రజలు మోసపోయారని మళ్లీ ఎన్నికల సమయంలో డబ్బుల సంచులతో కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని వారిని నమ్మవద్దన్నారు. తనను చిన్నతనం నుండి ఈ ప్రాంత ప్రజలు చూస్తున్నారని తన గురించి అందరికి తెలుసునని తాను తన తల్లి పేరుతో ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వార నియోజకవర్గంలోని పేదవారికి సేవలుచేస్తున్నామని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గం అనేక ససంవత ్సరాల నుండి ఒకే కుటుంబ పాలనలో ఉందని తనకు ఒకసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపించానని మంథని పట్టణం గతంలో ఏవిధంగా ఉంది ఇప్పుడు ఏవిధంగా అభివృద్ధి చెందిదో ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ నాయకులు తమపైన బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని వారి కుట్రలను తిప్పికొట్టేవిధంగా ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు. మంథని ప్రాంతంలో ఏ ఒక్క బిసి రాజకీయంగా ఎదుగలేదని తాను ఎమ్మెల్యే స్తాయికి ఎదిగితే తనను రాజకీయంగా ఖతం చేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా జడ్పీ చైర్మన్ మంథని



ప్రాంతానికి అనేక అభివృద్ధి పనులు చేశానని మళ్లీ తనను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే ప్రతి సంవత్స రం పేద ఆడబిడ్డలకు సామూహిక వివాహాలు, హైదరాబాద్‌లో హస్టల్ లో ఉండి చదువుకునే వారికి ఉచితంగా సౌకర్యం కల్పిస్తానని ఆయన అన్నారు. తాను ఏపదవిలో ఉన్న పేదవారి కోసం ఆలిచిసా ్తమన్నారు. ఈనెల 7వ తేదిన మంథనిలో ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభ ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువార్డులో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండలపార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, పట్టణ అద్యక్షుడు బత్తుల సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు బుద్దార్థి రాణితో పాటు మున్సి పల్ కౌన్సి లర్లు, కోఅప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వంత గూటికి చేరిన బిఆర్ఎస్ నాయకుడు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలకేంద్రంలోని కిష్టంపల్లి బాపూజీ నగర్‌కు చెందిన బిఆర్ఎస్ పార్టీనాయకులు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరగా గురువారం బిఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొలిపాక రాజయ్య, సజ్జనపు చొక్కయ్య గత రెండు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరారు కాగా తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం తాము కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంథని రాజకీయ ముఖ చిత్రం మారుస్తా

## - మంథని బిజెపి అభ్యర్థి సునీల్‌రెడ్డి

మంథని - ప్రభాతవార్త

మంథని అసెంబ్లీ నియోజకవర్గం ముఖచిత్రాన్ని భారతీయ జనతాపార్టీ మారుస్తుందని డిసెంబర్ 3న మంథని గడ్డపైన భారతీయ జనతా పార్టీ జెండా ఎగురుతుందని మంథని నియోజకవర్గం బిజెపి అభ్యర్థి చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడారు. మంథని నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీలో చేరి 3సంవత్స రాలనుండి పార్టీ అభివృద్ధి కోసం అహోర్నిశలు కష్టపడి పనిచేసి పార్టీక్యాడర్‌ను ఽకాపాడుతూ పార్టీని బలోపేతం చేసినందుకు పార్టీ అధిష్టానం తనకు టికెట ఇచ్చిచ తనపైన నమ్మకం ఉంచిందన్నారు. తన అభ్యర్థిత్వంపైన నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చినందుకు పార్ ్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, జాతాయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్‌తో పాటు పార్టీ పెద్దలందరికి అదేవిధంగా మంథని నియోజకవర్గంలోని ప్రతి ఒక్క బిజెపి కార్యకర్తకు ఆయన కృతజ్ఞ ్తలు తెలిపారు. తాను గత 15సంవత్స రాల నుండి మంథని నియోజకవర్గంలో రాజకీయంగా ఉంటూ బిఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుండి కష్టపడి పైకి తీసుకవస్తే ఆపార్ ్టీ నాయకత్వం తనకు రెండు పర్యాయాలు టికెట్ ఇవ్వకుండా అన్యాయం చేసిందని అన్నారు. ప్రస్తుతం బిజెపిలో గత పదిరోజుల నుండి టికెట్‌విషయంలో ఉత్కంఠ రేకేత్తించిందన్నారు. బిజెపి పార్టీ సిద్దాంత పరంగా ముందుకు పోతుందని నమ్మిన వారికి అన్యాయం చేయదన్నారు. ఈ సారి మంథని నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులను ప్రజలు పక్కన పెడుతారని వీరికి ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి అండగా నిలుస్తారని ఆయన అన్నారు. మంథని నియోజకవర్గంలో 1994 ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని ఆనాడు స్పీకర్ శ్రీపాదరావుపైన చందుపట ్ల రాంరెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాడని 2023లో శ్రీధర్‌బాబుపైన చందుపట్ల సునీల్‌రెడ్డి విజయం సాధిస్తాడని ఆయన అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కేవలం అభివృద్ధి, ఉపాధి, ఉద్యోగావకాశాలు పరిశ్రమల ఏర్పాటు మొదలైన వాటిపైన దృష్టిసారించటం జరుగుతుందని హత్యారాజకీయారలు, కక్షపూరిత రాజకీయాలు ఉండవన్నారు. ప్రజలు స్వేచ్ఛాయుత వాతవర్ణంలో జీవిస్తారన్నారు. మంథని



నియోజకవర్గంలో సర్వేలు అన్ని బిజెపి వైపు ఉన్నాయని అదేవిధంగా ఫలితాలు ఉంటాయన్నారు. ఈనెల 6న తాను నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నామినేన్ కార్యక్రమానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు ఎంపి బండి సంజయ్ హాజరవుతారని ఆయన తెలిపారు. అదేవిధంగా 15వ తేదీన బహిరంగ సభ ఉంటుందన్నారు. 30రోజులు బిజెపి కార్యకర్తలు, నాయకులు అవిశ్రాంతంగా యుద్ధంలా పోరాటం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్కా మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, బిజెపి నాయకులు కొండపాక సత్యప్రకాశ్, భోగోజు శ్రీనివాస్, కోరబోయిన మల్లికార్జున్ పటేల్, చిలువేరి సతీష్‌కుమార్, వీరబోయిన రాజేందర్, బూడిదద తిరుపతి, బోసెల్లి మౌనికతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పోలింగ్ రోజు డ్యూటిలో ఉండే ప్రతి ఒక్కరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** పోలింగ్ రోజున విధులలో ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేని వారందరికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 కొరకు ఏర్పాటు చేసిన వివిధ విభాగాల నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023 పోలింగ్ రోజున విధులలో ఉండి ఓటు హక్కును వినియోగించుకోలేని వారందరికీ పోస్టల్ బ్యాలెట్ ఫారం 12డి అందించాలని సంబంధిత విభాగాల నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా విధులలో ఉండే వారి వివరాలను సంబంధిత శాఖల అధికారుల ద్వారా స్వీకరించి రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలని సూచించారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, ఓటు వివరాల కొరకు వచ్చే ఫిర్యాదు దారులకు సహకరించాలని సూచించారు. ఓటు శాతం తక్కువగా ఉన్నట్లు గుర్తించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటు శాతాన్ని పెంచేలా కార్యక్రమాల కార్యచరణను రూపొందించాలన్నారు. చెక్ పోస్టులలో పట్టుబడే వాటి వివరాలను ఆయా రిటర్నింగ్ అధికారులకు ముందుగా తెలియజేయాలని, ఆర్వోలు మానిటరింగ్ విభాగాలకు సమాచారాన్ని అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్, హుజురాబాద్‌ల ఆర్వోలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కె.మహేశ్వర్, రాజులు, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, ఏసీపీ అడ్మిన్ లక్ష్మీ నారాయణ, వివిధ విభాగాల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీజేపీ అభ్యర్థుల ఎంపికపై చర్చించేందుకు మూడురోజుల క్రితం జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఢిల్లీ వెళ్లారు. గురువారం కరీంనగర్ జిల్లా కేంద్రానికి వస్తున్న సమయంలో దారి మధ్యలో రేణిగుంట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద పోలీసులు బండి సంజయ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్, తన వాహన తనిఖీకి పూర్తిగా సహకరించినట్లు తెలిపారు.

# జిల్లాలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు

**- సిపి అభిషేక్ మొహంతి**





**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున అక్రమంగా డబ్బు, మద్యం, ప్రజలను ప్రలోభపెట్టు ఇతర వస్తువులు అక్రమ తరలింపుకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లాలో విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు చేపడుతున్నామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి తెలిపారు. వారి ఆదేశాల మేరకు జిల్లాలోని పలుచోట్ల కేంద్ర సాయుధ బలగాలు, జిల్లా హెడ్‌క్వార్టర్స్ పోలీసులు ఉమ్మడి బృందంగా ఏర్పడి పక్కా సమాచారంతో ఆకస్మిక తనిఖీలు, మెరుపు దాడులు జరుపుతున్నామన్నారు. ఎన్నికలు ముగిసే వరకు ఈ దాడులు కొనసాగుతాయన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించి అక్రమ రవాణాకు పాల్పడిన, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నియమాలు అతిక్రమించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశం అన్నారు.

# ఆర్‌ఓ కార్యాలయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నవంబర్ 3 శుక్రవారం నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కానున్న క్రమంలో నామినేషన్ సమయంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం మానకొండూర్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఏర్పటిన నామినేషన్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. శుక్రవారం నుండి ప్రారంభం కానున్న నామినేషన్‌ల ప్రక్రియ కొరకు ఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. నామినేషన్ తంతు ముగిసే వరకు కార్యాలయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులకు వారు చేసే ఖర్చులు, నిర్వహించాల్సిన రికార్డుల గురించి తెలియజేయాలన్నారు. పార్టీల అభ్యర్థుల ఖర్చుల వివరాలను వ్యయ పరిశీలకులకు అందించాలని, ఎన్నికల నియమ నింబంధనల మేరకు ఏర్పాట్లు చేపట్టి ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ ఫెసిలిటేషన్ సెంటర్, నామినేషన్ పేపర్లు అందించే కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్, కంట్రోల్ రూంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ రిటర్నింగ్ అధికారి లక్ష్మీ కిరణ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించాలి





**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు 2023లో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్లను స్వయంగా సంబంధిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నవంబర్ 3 శుక్రవారం నుండి అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలు కానున్న దృష్ట్యా ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు వారి నామినేషన్ పత్రాలను ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని, సువిధ పోర్టల్ ద్వారా ఆన్లైన్‌లో దరఖాస్తును సమర్పించినప్పటికి అప్లికేషన్ సక్సెస్ అయిన తరువాత వచ్చే పత్రాలపై అభ్యర్థి స్వయంగా సంతకం చేసి ఆ కాపీలను ఆర్వో కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. నామినేషన్ కొరకు కళ్లద్దాలు, కండువ, టోపి వంటివి లేకుండా, బ్యాక్ గ్రౌండ్ తెలుపుతో అభ్యర్థి స్పష్టంగా కనిపించే పాస్ ఫోటోలు 20 ఇవ్వాలన్నారు. నామినేషన్ దాఖలుకు ఒకరోజు ముందు అభ్యర్థి పేరున ఎన్నికల ఖర్చుల కొరకు కొత్తగా బ్యాంక్ ఖాతాను ప్రారంభించాలని, ఖాతాకు సంబంధించిన వివరాలను ఆర్వో కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ఖర్చులు ఏవైనా 20 వేల లోపు నగదు రూపంలో అంతకు మించి జరిగే ఖర్చును చెక్కు రూపంలో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థుల్లో గుర్తింపు పొందిన జాతీయ లేదా రాష్ట్ర పార్టీలకు చెందిన అభ్యర్థులు ఒక ప్రతిపాదకున్ని, ఇండిపెండెంట్, రిజిస్టర్ పార్టీలకు చెందిన అభ్యర్థులు 10 మంది ప్రతిపాదకుల సంతకాలను సమర్పించాల్సి ఉంటుందని, వీరందరూ ఖచ్చితంగా సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటర్లు అయి ఉండాలని పేర్కొన్నారు. ప్రతిపాదకులలో ఎవరైన నిరక్షరాస్యులైతే సంతకం చేయలేని వారు ఉన్నట్లయితే వారి బొటనవేలి ముద్రను ఆర్‌ఓ సమక్షంలో ఇవ్వాలసి ఉంటుందన్నారు. రిజర్వు చేసిన నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులు వారి కుల ధృవీకరణ నామినేషన్ రోజు సమర్పించాలని, ధృవ పత్రాలను సమర్పించని పక్షంలో నామినేషన్ ప్రక్రియ ముగిసేలోగా, స్క్రుటిని సమయానికి ఆర్వో కార్యాలయంలో దాఖలు చేయాల్సి ఉంటుందని అన్నారు. నామినేషన్ ముందు జనరల్ అభ్యర్థులు 10 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.వేలు చెక్కు లేదా చాలన్ రూపంలో సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించాలని, ఒక అభ్యర్థి రెండు నియోజకవర్గాలలో ఒకేసారి పోటీ చేసుకోవచ్చుని తెలిపారు. నామినేషన్ సమర్పించిన రోజే ఎలక్షన్ ఏజెంట్ వివరాలను కూడా తెలియజేయాలని, అభ్యర్థులు ఎన్ని నామినేషన్‌లను సమర్పించిన రిజిష్టర్‌లో నమోదు చేసిన క్రమ సంఖ్య ఆధారంగానే నామినేషన్ పత్రాలను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, బహుమతులు, అక్రమంగా మద్యం సరఫరాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎక్కడైన ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తెలిసినట్లయితే ఆ ప్రాంతం నుండి సి-విజిల్ మొబైల్ యాప్ ద్వారా లైవ్ లోకేషన్‌తో కూడిన ఫోటోతో ఫిర్యాదును సమర్పించాలని, ఫిర్యాదు దారుల వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, మా దృష్టికి వచ్చిన సుమోటాగా స్వీకరించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాలలోని వాహనాల అనుమతుల కొరకు పోలీస్ నోడల్ అధికారుల ద్వారా అనుమతుల కొరకు పోలీస్‌నోడల్ అధికారుల ద్వారా అనుమతులను ఆర్‌ఓ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కొరకు కావాల్సిన మౌళిక వసతులను కల్పించడం జరుగుతుందని, దివ్యాంగులు, 80 సంవత్సరాలు పైబడిన వృద్ధులు కొరకు ప్రత్యేక సదుపాయాలను కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి, మానకొండూర్, కరీంనగర్, హుజూరాబాద్‌ల ఆర్వోలు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, కె.మహేశ్వర్, రాజు, జిల్లా రెవెన్యూ అధికారి పవన్ కుమార్, ఎసిపి అడ్మిన్ లక్ష్మీ నారాయణ, బిఎస్పి పార్టీ ప్రతినిధి సిరిసిల్లా అంజయ్య, బీజేపీ పార్టీ ప్రతినిధి బీ.రమణారెడ్డి, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి మిల్కూరి వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహాన చారి, ఎస్‌కే.సిరాజ్ హుస్సేన్, ఎంఐఎం పార్టీ ప్రతినిధి సయ్యద్ బర్కత్ అలీ, మొహ్మద్ అబ్బాస్ సమి, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, టీడీపీ పార్టీ ప్రతినిధి కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** 2024 సంవత్సరంలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికలను పగడ్బందీగా నిర్వహించేందుకు ముందస్తుగా కార్యచరణ రూపొందించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారధి అన్నారు. గురువారం కరీంనగర్ రెస్ట్ హౌస్‌లో వచ్చే సంవత్సరం నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, ఏర్పాట్లు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఆర్డీఓ కే.మహేశ్వర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా జగిత్యాల జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు సంతోష్‌కుమార్, ఐఆర్ఎస్ జిల్లా కేంద్రానికి గురువారం సాయంత్రం చేరుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారిణి,కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు బిఎస్ లత,దివాకర్,ఆర్డీవో నరసింహ మూర్తిలు పరిశీలకులకు మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు శ్రీధర్, నరేష్, సుజాత, ఎన్.భీమ్‌కుమార్, తదితరులు ఉన్నారు.

